విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 1-50	రు. 8-10
3 నెలలకు	22-60	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతోసహా దినపత్రిక 25 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★ Regd. No. H/VJ/47

విశాలాంధ్ర

706868

విశాలాంధ్ర

దీపావళి ప్రత్యేక అనుబంధం

విశాలాంధ్ర 3-11-75 సోమవారం దీపావళి సందర్భంగా ప్రత్యేక అనుబంధంతో సహా 16 పేజీలకు తక్కువ లేకుండా వెలువడుతుంది. వాతకులు, ఏజెంట్లు గమనించగోర్తాం. వెల 40 పైసలు మాత్రమే

సంపుటి 25 సంచిక 196 | విజయవాడ 2-11-75 ఆదివారం | 6 పేజీలు 25 పైసలు

నవంబరు 7 న విజయవాడలో ప్రజా ప్రదర్శన

పెద్ద సంఖ్యలో ప్రజా సమీకరణకు కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీల కృషి

గుంటూరులో మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, నవంబర్ 1

ఈ నెల 7 వ తేదీన విజయవాడలో జరిగే ప్రదర్శనకు పెద్ద యెత్తున ప్రజలను సమీకరించేందుకు కాంగ్రెసువాదులు, కమ్యూనిస్టులు తీవ్ర కృషి చేస్తున్నారని గుంటూరు జిల్లాలోనుండి అక్కడికి వచ్చిన సమీకరించేందుకు జిల్లాకాంగ్రెస్ పిల్లలుంటందని ప్రదర్శన ఆహ్వానసంఘ అధ్యక్షులు మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు నేడిక్కడ అన్నారు.

20 అంశాల కార్యక్రమం అమలుకు రోడ్డుపైన జరిగే ఈ ప్రదర్శనకు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బరువా, కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండి రాజేశ్వరరావులతోపాటు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి సి సేథీ కూడా హాజరు కావచ్చునని మధ్యాహ్నం ఎత్రికల వారితో మాట్లాడుతూ అయన చెప్పారు.

శ్రీమండలి, శ్రీ వంకా పిలుపు

ఏలూరు, నవంబరు 1

నవంబర్ 7 న విజయవాడలో జరిగే ప్రజా ప్రదర్శనను జయప్రదం చేయాలని విద్యాశాఖామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు శాసనసభ ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ వంకా సత్యనారాయణ నేడిక్కడ పిలుపిచ్చారు.

రాష్ట్ర అవతరణ పంచాయతీరాజ్ రజతోత్సవాల సందర్భంగా వార్షికోత్సవాలు జరుపుతున్న శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ అధ్యక్షతన మోతేలింగరాజపార్కులో జరిగిన బహిరంగసభ నుద్దేశించి వారు ప్రసంగించారు.

ఇంగ్లీషువారి పాలనవలన దెబ్బతిన్న భావసమైక్యతను తిరిగి నిర్మించి సంరక్షించుకోవడంలో ఆంధ్రప్రదేశ్ అనేక అడుగులు ముందుకు పోయిందని మంత్రి శ్రీ మండలి అన్నారు. ఈనాడు నడిచిన లక్షల కిలోమీటర్ల పాదయాత్ర ఫలితంగా 20 అంశాల కార్యక్రమం అమలుకు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు కంకణం కట్టడం ముదావహం 7వ తేదీన విజయవాడలో జరిగే ప్రజా ప్రదర్శనను 8 వ తేదీన హైదరాబాదులో జరిగే పాదాన్ని వ్యతిరేక మహాసభను జయప్రదం చేయడం మన కర్తవ్యం అన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపిరాజు ప్రసంగిస్తూ, కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల ఐక్యకార్యాచరణవల్ల హర్షం ప్రకటించారు.

జిల్లా పరిషత్ తాత్కాలిక అధ్యక్షులు శ్రీ మునిలయ్య, కలెక్టర్ శ్రీ టి ఖుదా స్వామిరెడ్డి, మచిలీపట్నం పట్టణ కాంగ్రెస్ నాయకులు శ్రీ అముదాల అప్పలస్వామి ప్రసంగించారు. అనంతరం "తెలుగుతల్లి" పేరిట ప్రదర్శన జరిగింది.

సంయుక్త ప్రదర్శన

అంతకుముందు పురవీధులగుండా పట్టణ కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీలకు చెందిన మునిసిపల్ కార్యకర్తలు ప్రదర్శనలో పాల్గొన్నారు. ఇదే రోజున ఆ పట్టణంలో కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో సంయుక్త ప్రదర్శన జరిగింది.

విచ్ఛిన్నశక్తుల చర్యలపట్ల అప్రమత్తత ఆవశ్యకత

ముఖ్యమంత్రి హెచ్చరిక

కర్నూలు, నవంబర్ 1

ప్రధాని అర్థిక కార్యక్రమాన్ని విచ్ఛిన్నం చెయ్యడానికి కొందరు ఆసంతృప్త జీవులు ప్రయత్నిస్తున్నారని, అటువంటివారు జరిపే కార్యకలాపాల్ల అప్రమత్తతతో వ్యవహరించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె వెంగళరావు నేడిక్కడ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

అటువంటి విచ్ఛిన్న చర్యలు జరిపే వారిపై తీవ్రచర్యలు తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని అయన హెచ్చరించారు.

ఇక్కడికి 28 కిలోమీటర్ల దూరంలో వున్న నందికొట్కూరులో రు 12 లక్షల వ్యయంతో నెలకొల్పతలపెట్టిన రక్షిత మంచినీటి పథకానికి శంకుస్థాపన చేశారు.

అక్టోబరు నెలలో అకాల వర్షాలు కురిసి నందువల్ల ఖరీఫ్‌పంటలకు కొంతనష్టం సంభవించినా రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తిలో కొరత ఏర్పడదని పెద్దప్రాంతాల్లో పండించే వాణిజ్య పంటలపై పన్నులను తగ్గిస్తామని చెప్పారు

ఎచ్చెర్లమార్గిలో పరదరాజస్వామి ప్రాజెక్టు నిర్మాణాన్ని రు. 3 కోట్లతో చేపడతామని చెప్పారు

రాష్ట్రంలో అంతర్జాతీయ మహిళా సంవత్సరాన్ని పురస్కరించుకుని మహిళాసంక్షేమ కార్యకలాపాలకు రు. 30 లక్షలు ఇచ్చు పెడతామని చెప్పారు.

లెవీచెల్లించని రైతులపై శిక్షల ఉపసంహరణ

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, నవంబరు 1

ఆంధ్రప్రదేశ్ ధాన్య సేకరణ లెవీ ఉత్తరువు (1972) నిబంధనల మేరకు లెవీ ధాన్యం యివ్వడంలో విఫలమైన వ్యవసాయదారులపై విధింపబడిన శిక్షలను ఉపసంహరించాలని ఆంధ్రప్రభుత్వం నిర్ణయించింది అమీరకు కలెక్టరకు ఆదేశాలు జారీచేసినట్లు సివిల్‌సప్లయ్ డైరెక్టరు ఒక పత్రికా ప్రకటన జారీచేశారు.

ఉత్తర సరిహద్దుల్లో చైనా సైనికుల కాల్పులు

నలుగురు భారత సైనికుల మృతి; చైనా చర్యకు తీవ్ర నిరసన

న్యూఢిల్లీ, నవంబరు 1

భారత ఉత్తర సరిహద్దులోకి చైనా సైనికులు చొరబడి జరిపిన కాల్పుల్లో భారత భద్రతా దళాలకు చెందిన నలుగురు సైనికులు మరణించారు.

ఈ సంఘటన అక్టోబరు 21న జరిగింది

1962 అక్టోబరు 20 వ తేదీన చైనా భారతదేశంపై దాడి చేసింది.

భారత వైపునుంచి ఎలాంటి కవ్వింపు చర్యా లేకుండానే చైనా సైనికులు ఈ దాడికి ఒడిగట్టారని అధికార ప్రతినిధి వెల్లడించారు.

అయితే ఈ సంఘటన జరిగిన ప్రాంతం మేరే అయన ఖచ్చితంగా తెలపలేదు.

ఇప్పుడీ సంఘటన జరిగిన చోట గతంలో ఎప్పుడూ ఎలాంటి సంఘటన సంభవించలేదన్నారు

అాయుధులైన 40 మంది సైనికులు భారత భూభాగంలోకి చొరబడి కాల్పులు జరిపారన్నారు

ఒక నాన్ కమిషన్డ్ ఆఫీసరు మరో అయిదుగురు మామూలు జవానులుమామూలు గస్తీ కార్యక్రమం కొనసాగిస్తుండగా చైనా సైనికులు వారిపై ఒక్కసారిగా దాడి జరిపారు.

భారత భద్రతాదళాలకు చెందిన నలుగురు కనిపించడంలేదని మొదట వార్త వచ్చింది అయితే వారు కాల్పుల్లో మరణించి నట్లు తర్వాత దౌత్య వర్గాలద్వారా తెలియవచ్చిందని అధికార ప్రతినిధి వెల్లడించారు

మరణించినవారి శవాలను కూడా తిప్పి పంపారు అదే గస్తీసమయంలోని యితరులు జవాన్లు సురక్షితంగా ఉన్నారు.

నిరసన

భారత ప్రభుత్వం ఈ సంఘటన పట్ల చైనాకు తన తీవ్ర నిరసనను వ్యక్తం చేసిందని అయన తెలిపారు.

మామూలు గస్తీ కార్యక్రమం కొనసాగిస్తున్న భారతదళాలపై దాడిజరిపి ఉద్దేశపూర్వకంగానే దుందుడుకుచర్యకు పాల్పడ్డారన్నారు

ఒక విలేకరి ప్రశ్నకు సమాధానమిస్తూ సంఘటన జరిగిన కర్కిష ప్రదేశమేదో ప్రస్తుతానికి తెలపలేనన్నారు.

మరో ప్రశ్నకు జవాబిస్తూ నీ క్కిం ప్రాంతంలో ఈ సంఘటన జరగలేదన్నారు.

ఈ విషయం ఇన్నాళ్ల తరవాత ఎందుకు తెలుపున్నారన్న ప్రశ్నకు సమాధానమిస్తూ నూరుమూలలో సంఘటన జరిగింది. కాబట్టి వార్త రాజధాని చేరడానికి ఆలస్యమైందన్నారు

ధాన్యం అమ్మకంలో ఇబ్బందులు తొలగించాలి

కలెక్టర్లకు మంత్రి ఆదేశం

హైదరాబాదు, నవంబరు 1

ఇటీవల కురిసిన భారీవర్షాల మూలకంగా ధాన్యం అమ్మకంలో రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన నివారణ చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్లకు వ్యవసాయమంత్రి శ్రీ చౌక్కారావు నేడిక్కడి కోరారు.

ఇక్కడికి 40 కిలోమీటర్ల దూరానగల చెవెళ్ల దాకాలోని దోబీపీటలో కొనసంక్షేమ కేంద్రం భవనానికి శంకుస్థాపన చేస్తూ అయన ప్రసంగించారు

ముఠా రాజకీయాలకు అతీతంగా పంచాయతీరాజ నిర్వహణ

రజతోత్సవాలను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ఉపన్యాసం

హైదరాబాదు, నవంబరు 1

ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అయిన పంచాయతీ వ్యవస్థ ముఠా రాజకీయాల గ్రూపులతో కలుషితం చేయబడరాదని, దాన్ని పవిత్రం చేయడం ద్వారానే రాష్ట్రంలోనూ, దేశంలోనూ ప్రజాస్వామ్యాన్ని స్థిరపర్చడం సాధ్యపడుతుందని ముఖ్యమంత్రి శ్రీ కె వెంగళరావు నేడిక్కడ పిలుపునిచ్చారు

నేటి నుండి 19 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా జరిగే పంచాయతీరాజ్ రజతోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం హైదరాబాదులో ఆయన ప్రసంగిస్తూ పంచాయతీరాజ్ రజతోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం హైదరాబాదులో ఆయన ప్రసంగిస్తూ

అత్యవసర పరిస్థితి కొనసాగుతుంది

రాయదుర్గం, నవంబరు 1

ప్రజా సంక్షేమం అనే ధ్యేయం నాదంతటదేకాకా అత్యవసర పరిస్థితి కొనసాగుతుందని వెంకటరమణ రాజధాని మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడిక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో స్పష్టం చేశారు

అత్యవసర పరిస్థితివల్ల సత్ఫలితాలు లభించాయన్నారు.

కాంగ్రెసువారి సిద్ధాంతాలకు కట్టుబడని వారు సంస్థనుంచి బయటకు పోవడంవలేనని అయన అన్నారు.

ఎవరు నిర్ణయాలు తీసుకోవడంలో కాలాన్ని వృథా చేయరాదని కోరారు.

భారత్, అఫ్ఘన్ ఒప్పందం

కాబూల్, నవంబరు 1

పరిశ్రమలు, వ్యవసాయం, ఆరోగ్యం వగైరా రంగాలలో పరస్పర సహకారానికి అవకాశం కలిగించే సమగ్ర ఒప్పందంపై నేడు భారత్, అఫ్ఘనిస్తాన్‌లు సంతకాలు చేశాయి.

భారత విదేశాంగశాఖ మంత్రి శ్రీ దినేష్ అఫ్ఘన్ పర్యటన ముగింపు సందర్భంగా ఒప్పందం జరిగింది. భారత్ తరపున శ్రీ దినేష్, అఫ్ఘన్ తరపున ప్రధానాకా మంత్రి అలీ అహ్మద్ జుర్మేత్ ఒప్పందంపై సంతకాలు చేశారు.

వచ్చే సంవత్సరం జులై నుంచి రెండేళ్ల పాటు యీ ఒప్పందం అమలులో వుంటుంది ఒప్పందం చేసేటప్పుడు భారత ప్రభుత్వం అఫ్ఘనిస్తాన్‌లో మూడు పారిశ్రామిక వాటికలు నిర్మిస్తుంది.

నలుగురు ఆఫీసర్ల బదిలీ

దుర్గాపూర్ ఉక్కుఫ్యాక్టరీలో

దుర్గాపూర్, నవంబరు 1

తమ విధులను అసంతృప్తికరంగా నిర్వహిస్తున్నందుకు, ప్రవర్తనకు సంబంధించిన వారి రికార్డు చెడుగా వున్నందువల్ల దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీలో పనిచేస్తున్న నలుగురు ఆఫీసర్లను ఉద్యోగాలనుండి తొలగించినట్లు ఆ ఫ్యాక్టరీ ప్రతినిధి నేడు తెలియజేశాడు.

ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాలు

హైదరాబాదు, నవంబర్

రాష్ట్ర మంతటా నేడు ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాలు, పంచాయతీరాజ్ రజతోత్సవాలు వైభవంగా జరిగాయి.

రాష్ట్రమంతటా ఎక్కడా ఎగురవేసి, అర్చలువిర్మించి విద్యుత్ దీపాల అలంకరణలు జరిపారు. వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు

రాష్ట్ర రాజధానిలో లెఫ్టినెంట్ గవర్నర్ భవనంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు చక్కగా అలంకరించారు. గత రాత్రి నుండి విద్యుత్ దీపాల తోరణాలతో కన్నుల పండువుగా వుంది.

అందనగరాల్లో అన్ని ప్రధానమైన రోడ్లమీద ప్రధానమంత్రి 20 అంశాల కార్యక్రమాన్ని గురించి, పంచాయతీరాజ్ సంస్థలు పాల్గొంటిని విజయాలను తెలిపే వివిధ నినాదాలతో కూడిన ఆర్చీలను నిర్మించారు.

చరిత్ర ప్రసిద్ధి పొందిన చార్మినార్‌వద్ద నేడు పలువిధాలైన సంస్థలు ప్రారంభోత్సవం జరపడం ప్రత్యేకించి చెప్పుకోదగిన విషయం

ఈ సందర్భంగా స్థానిక చారిత్రక కట్టడాలు ముఖ్యమైన సర్కిళ్లను కూడా ప్రదర్శించారు

రాష్ట్రపతి న్యూఢిల్లీ రాక

న్యూఢిల్లీ, నవంబరు 1

రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ అస్సాం మేఘాలయలలో నాలుగు రోజుల పర్యటన ముగించుకుని నేటి పొద్దుపోయాక తిరిగి రాజధాని చేరుకున్నారు.

పరపతి ఆంక్షల సడలింపు

బొంబాయి, నవంబర్ 1

తక్కెడ, పేడుశెనగ, పత్తి వంటి తదితర వినియోగపరకులపై అంక్షలు ఉపసంహరించి పరపతి విధానాన్ని సడలిస్తూ రిజర్వు బ్యాంకు నేడొక ప్రకటన చేసింది

ఈ నవంబర్ నుండి ఆరునెలలపాటుసాగే రుణవిధానం అమలుతంలో అంక్షల కొనసాగించేనవనీ అయితే దీన్ని "మరింత సడలించి విడుదలతో కూడినదిగా చేశాం అని రిజర్వు బ్యాంక్‌గవర్నర్ శ్రీ కె.జి. పూనాయిత ఉన్నతాధికారులు నేడిక్కడ చెప్పారు విస్తృత ఆర్థిక వ్యవస్థలోని సంక్లిష్ట పరిస్థితికి అనుగుణంగా బ్యాంకుల పరపతి కార్యకలాపాల అవకాశాలు పెంచేందుకు ఈ చర్య తీసుకున్నామన్నారు.

ఇప్పుడే ముగిసిన లావాదేవీలు తక్కువగా ఉన్నే కాలంలో బ్యాంకు డిపాజిట్లు యిరవై రెండు వంతులు పెరిగాయి.

ఈరబ్బీ సీజనులోకూడా పరపతి విస్తరణ ఇంతే వుంటుందని తాము భావిస్తున్నట్లు డిప్యూటీ డైరెక్టరు డాక్టరు ఆర్. కె. హజారీ, డాక్టరు కె యస్ కృష్ణస్వామి చెప్పారు.

1975-76 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు డిపాజిట్లు రు. 2,100 కోట్లకు పెరగవచ్చు ఇందులో పెరుగుదల ఇంతవుంటారు. 1,150 కోట్లు ఉంది. ఈ విధంగానట్లే అరు మాసాలలో పరపతి విస్తరణదాదాపు రు. 600 కోట్లు ఉండవచ్చు

పజాస్వామ్యాన్ని విచ్ఛిన్నంచేసేయత్నాలకు ప్రతిగా ప్రజాభిప్రాయ సమీకరణ

కామన్‌వెల్త్ పార్లమెంటరీ సభలో కేంద్ర మంత్రి శ్రీ మెహతా ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబరు 1

ప్రజాతంత్ర క్రమాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలను వ్యతిరేకంగా జరిగిన ప్రజాభిప్రాయాన్ని నిర్మించడం ద్వారా పార్లమెంటు అధికారానికి, ప్రతిష్ఠకు ఎదురయ్యే సవాలేలను బాగా ఎదుర్కొనే వచ్చునని పార్లమెంటరీ వ్యవహారాల సేమ్ మంత్రి శ్రీ ఓం మెహతా నేడిక్కడ అన్నారు.

పార్లమెంటు సభ్యులు అన్న అంశంపై కామన్‌వెల్త్ పార్లమెంటరీ మహాసభలో ప్రసంగిస్తూ పార్లమెంటు ప్రజాస్వామ్యంలో అన్ని సమస్యలను చర్చల ద్వారా, అభిప్రాయాల సర్దుబాటుద్వారా, ఏకాభిప్రాయాన్ని ఆమోదించడంద్వారా ఎదుర్కొనగలవని పుంటుందని చెప్పారు.

"పార్లమెంటు ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ యంత్రాంగమే అంతిమ రాదు క్రమమైన నాయకత్వ ఉనికిలో అందర్ని కలిపివుంచడంకు అవకాశాన్నిస్తుంది. దానికున్న విశిష్ట లక్షణం దానికున్న ప్రజాభిప్రాయం ప్రజాభిప్రాయాలు" అని శ్రీ మెహతా అన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ఉత్తరదాయకత్వం చేయడం ప్రతిపక్షం యొక్క ధార్మిత కార్యమే ప్రధాన ప్రతిపక్ష ఉపనాయకుడు వి విలియమ్ విట్లా అభిప్రాయంలో శ్రీ మెహతా అంగీకరించారు.

పార్లమెంటు అధికారానికి, ప్రతిష్ఠకు దోహదం, ఏకీభావం ప్రమాదంపై దర్శనం ప్రారంభిస్తూ ప్రభుత్వం చేస్తున్నది పనైన గిలగిటమే గాక ఒక కొత్తలను ప్రభుత్వం అమలుపరచే విధంగా చేయవచ్చును" అని దాని దాపించినట్లు ప్రభుత్వాన్ని జవాబుదారీ చేయడంలో ప్రతిపక్షం పెరుకాదాదాని దర్శనం ప్రారంభించిన విట్లా అన్నారు.

వ్యక్తిగత అధికారం కొరకు పోరాటంలో పార్లమెంట్ రణరంగం కాదనీ అయన చెప్పారు.

విట్లాంతాభిప్రాయాలతో ఏకీభవిస్తూ ప్రజల సంక్షేమం కొరకు అవసరమైన శాసనాలు ఆమోదించే విధంగా ప్రభుత్వం సహకరించేందుకు ప్రతిపక్షం సిద్ధంగా వుండాలని శ్రీ మెహతా పేర్కొన్నారు.

పార్లమెంటు వ్యవస్థ నిజమైనదంతంగా పనిచేయడానికి అవసరమైన ముఖ్యమైన నిబంధన మెజారిటీ పాలన సూత్రాన్ని అంగీకరించడం. అల్పాభిప్రాయం మెజారిటీ నిర్ణయాలను కట్టుబడేందుకు మైనారిటీ అంగీకరించడం అవసరం" అని మెహతా పేర్కొన్నారు.

పార్లమెంటులో ప్రతిపక్షానికి అధికార స్థానం కల్పించడం అదుపుపై పార్లమెంటరీ వ్యవస్థ ఎత్తివేయడానికి ప్రయత్నాలు జరిగాయని శ్రీ మెహతా తెలిపారు.

ప్రతిపక్షం అధ్యక్షుడుగా వ్యవహరిస్తే, ప్రజా ప్రయోజనాల దృష్టితో దాని కార్యకలాపాలు పుంటే ఎక్కువ అవకాశం ప్రభుత్వాన్ని కంట్రోలు లేయడం, అధికార దుర్వినియోగ అవకాశం నిరోధించగలదని అయన పేర్కొన్నారు.

దీన్నొక యొక్క తక్షణ పరిణామమే అంటే ప్రజాతంత్ర ప్రభుత్వం యొక్క అత్యంత శక్తివంతమైన పాలనం పార్లమెంటు అనే దానిపట్ల ప్రజా విశ్వాసం పన్నగిల్లుతుంది.

అనుమతి తెలియచేసేందుకు గల అధికారాన్ని విస్తరించేందుకు లైసెన్సుగా మార్చడాలు రాజ్యాంగ పరిధిలోనే పని చేస్తూ ఇటువంటి సవాల్‌లను ఎదుర్కొనే పని స్వంత పద్ధతులను రూపొందించుకున్నాం. వాస్తవానికి రాజ్యాంగమే అవసరమైన రక్షణలను కల్పిస్తుంది" అని శ్రీ మెహతా వివరించారు.

ప్రజలకు, ఎన్నికైన ప్రజా ప్రతినిధుల మధ్య మరింత పన్నుహోత సంబంధాలుండేందుకు వీలుగా పార్లమెంటరీ కార్యకలాపాలు చెలివిడిన ద్వారా ప్రదర్శించాలని విట్లీ సూచించారు.

పార్లమెంట్ ప్రతిపక్షపై దానిని ప్రతిపాదించడం, ఎదుర్కొనడం చాలా అవసరమని అయన పేర్కొన్నారు.

రఘురామయ్య సూచన

భారత ప్రతినిధిపక్ష నాయకులైన శ్రీ రఘురామయ్య మాట్లాడుతూ పార్లమెంటరీ వ్యవస్థలో ఓటర్ల విశ్వాసాన్ని కాపాడేందుకుగాను బలహీనవర్గాల బాధితులపట్ల త్వరగా స్పందించాలని సూచించారు.

వర్తమాన దేశాలలో పార్లమెంటు

మిగతా 4 వ పేజీలో

'తీర్పు'

1. మనసున్న మంచివాళ్లంతా మెచ్చుకుంటున్న ప్రయోగమే విశ్వేశ్వరరావు 'తీర్పు'

2. జీవిత విలువలు తెలుసుకోగలిగే ప్రతివారి హృదయంలో చిరకాలం నిలిచిపోయే దృశ్య కావ్యమే 'తీర్పు'

3. విద్యే వాళ్ళను ఏడ్పిస్తూ, నవ్వే వాళ్ళను నవ్వించే మన సమాజం మీద 'తీర్పు' విశ్వేశ్వరరావు చేసిన ప్రయోగమే

GOTETI

ఓమ్

యుగయుగాల సత్యమ్

రామాయణములో సీతను రావణాసురుడు లంకకు ఎత్తుకొనిపోయి నానాదుర్భాషలతో అవమానపర్చినందుటంగాను ఫలితం సర్వసౌకర్యాలతో స్వర్గసౌఖ్యము లనుభవించే లంకాపట్టణం యావత్తూ సర్వనాశనమైనది. భారతంలో దుశ్శాసనుడు ద్రౌపదిని కౌరవసభలో దీరలు విప్పి అవమానపర్చినందుకుగాను యదకు భారతయుద్ధమే జరిగి కౌరవ సామ్రాజ్యము సర్వనాశనమైనది.

కారణమేమంటే స్త్రీని అప్పుడు యిప్పుడూ ఎప్పుడూ కూడ అవమానపర్చటం మంచిదికాదు. అది అల్లకల్లోలాలకు దారితీస్తుంది. శాంతి అనేది అల్లకల్లోలాలలో మనుగలదించదు. ప్రతి ప్రాణికి జన్మనిచ్చినది స్త్రీ. తల్లిని పూజించే తనయులే నిజమైన శాంతిని పొందగలరు. అమ్మలగన్న యమ్మ అగు ఆ పరమేశ్వరిని ప్రతినిత్యం అంబికా దర్బార్ బత్తి దూపముతో ధ్యానించి నిజమైన శాంతిని పొందండి అంబికా దర్బార్ బత్తి పరిమళం ఆ జగన్మాతకు చాలా యిష్టం.

అంబికా దర్బార్ బత్తి తయారుచేయువారు

AMBICA DURBAR BATHI

Manufacturers: AMBICA CHEMICAL PRODUCTS WEST ELURU

అంబికా కెమికల్ ప్రొడక్ట్స్ (రజిస్టరు)

పవరుపేట, అసూయ భవన్, ఏలూరు.

ఫోన్: నం. 216 గ్రాము AMBICA

15 వేల మహిళల సమీకరణ

కృష్ణాజిల్లా మహిళా సమాఖ్య నిర్ణయం

విజయవాడ, నవంబరు 1

20 అంశాల అర్థిక కార్యక్రమానికి రోజ్వెల్టు నవంబరు 7 న విజయవాడలో జరిగే ప్రదర్శనను జయప్రదం చేయుటకు వివిధవర్గాలకు చెందిన 15 వేలమంది మహిళలను సమీకరించుటకు కృష్ణాజిల్లా మహిళాసమాఖ్య కార్యవర్గం నిర్ణయించింది.

విజయవాడలో నిన్న శ్రీమతి కొన్యశెట్ల సుబ్బమ్మ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ అత్యవసరసమావేశం ఈ నిర్ణయాన్ని తీసుకున్నది

సమానత్వం, అభివృద్ధి, శాంతికొరకు పోరాడే మహిళల ఉద్యమానికి అత్యంత ప్రముఖురాలిగా ఉదాహరణగా నిలుస్తుందని శ్రీమతి సుబ్బమ్మ అన్నారు.

పాలస్థులు పట్టుకుని స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడంలోను, 20అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుపరచడంలోను తమ అక్కలు కూడా ఇమిడివున్నందున కాంగ్రెసు, కమ్యూనిస్టువార్లు, ప్రగతిశీల ప్రజాతంత్ర శక్తులతో కలసి ఈ ప్రదర్శనను జయవంతం చేయాలని కార్యవర్గం పిలుపునిచ్చింది.

అన్ని తాలూకాలనుండి వచ్చిన కార్యకర్తలు అమ్మలు తమ తమ తాలూకాలనుండి శ్రీమతి సుబ్బమ్మ వార్తాహరులా చేస్తామని తెలియచేశారు.

కృష్ణాజిల్లా లారీ ఓనర్సుకు విజ్ఞప్తి

శ్రీ కడియాల సాంబశివరావు ప్రకటన

విజయవాడ, నవంబరు 1

20 అంశాల అర్థిక ఉద్యమం అమలు కై నవంబరు 7 వ తేదీ విజయవాడలో జరిగే నున్న ప్రదర్శన జయప్రదం చేయాలని కృష్ణాజిల్లా లారీ యజమానులందరూ లారీలతో యిచ్చి సహకరించాలని కృష్ణాజిల్లా లారీ ఓనర్సు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కడియాల సాంబశివరావు ఒక పత్రికాప్రకటనలో పేర్కొని విజ్ఞప్తి చేశారు.

అయిన తమ పత్రికా ప్రకటనలో యిలా పేర్కొన్నారు

"20 సూత్రాల ఉద్యమం నవంబరు 7 న ప్రదర్శన పి డబ్ల్యు డి గ్రౌండ్స్‌లో పెద్ద జనసమీకరణతో జరుగనున్నది. ఆ సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి కె బరువా దేశ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండి రాజేశ్వరరావు, యితర ప్రముఖులు వచ్చేస్తారు. ఇది జయప్రదం కావడానికి తాలూకాలు యిచ్చి సహకరించవలసిందిగా లారీ యజమానులందరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

విశాలాంధ్ర

1975 నవంబరు 2 ఆదివారం

అహారమండలాలు రద్దు

నవంబరు 7 నుండి రాష్ట్రంలోగల వివిధ ఆహారమండలాలను రద్దుచేసి, రాష్ట్రమంతటినీ ఒకే ఆహార మండలంగా చేయటం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటించారు. వివిధ మండలాలమధ్య యిప్పుడున్న చెక్‌పోస్టులను ఎత్తివేసి రాష్ట్ర సరిహద్దు ప్రదేశాలలో నీటిని కట్టుదిట్టంగా ఏర్పాటు చేయడం జరుగుతుందనికూడా ముఖ్యమంత్రి ప్రకటనలో పేర్కొనడం జరిగింది.

ప్రభుత్వ ధాన్య సేకరణ విధానం జయప్రదం గావడానికి రాష్ట్ర సరిహద్దులను బియ్యాన్ని చేరవేసే అక్కడి నుండి ఇతర రాష్ట్రాలకు అక్రమ ఎగుమతులు సాగించకుండా నిరోధించడానికి గాను ఇప్పటివరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలను కొన్ని మండలాలుగా విభజించి, వాటి మధ్య ధాన్యం అక్రమ రవాణాను నిషేధించారు. జరిగింది. ఇందుకే వివిధ మండలాల మధ్య చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు.

ఈ ఏడాది మన ఇరుగు పొరుగు రాష్ట్రాలలో ఖరీఫ్ పంటలు బాగానే వుంటాయని అంచనా వేస్తున్నారు. అలాగే రబీ పంటకూడా సజావుగానే వుంటుందని అంచనా. అయినా ఇప్పుడప్పుడే సరిహద్దు రాష్ట్రాలలో ఆహారకొరత పూర్తిగా తొలగి పోతుందని చెప్పలేము.

రాష్ట్రంలో ఖరీఫ్‌పంట అధిక వర్షాలవల్ల కొంత దెబ్బతిన్నా మొత్తంమీద బాగానే వుంటుంది. రిజర్వాయర్లలోను, చెరువులలోనూ నీరు పుష్కలంగా వున్నందున వేసవి పంట కూడా బాగానే పండవచ్చు. గత వేసవిలో పండిన ధాన్యం ఇంకా భూస్వాములదగ్గ, ధనిక రైతాంగమువద్ద తగినంత నిల్వలు వున్నాయి. మిల్లర్లవద్దకూడా బియ్యం నిల్వలున్నాయి.

జొన్నలు, సజ్జలు,ఇతరతుముందు క్వింటాలుకు రు.135/-లు అమ్ముతున్నది. ఇప్పుడు 65/- రూపాయలకు పడిపోయింది. ఇది ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధరలకంటే తక్కువని వేరుగా చెప్పనవసరం లేదు.

ధాన్యం ధరల విషయంకూడా అలాగేవుంది. మార్కెట్‌లోకి వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు కొనడంలేదు. కొన్నా రైతులకు డబ్బు చెల్లించడంలేదు. వివిధ జిల్లాల నుండి వస్తున్న వార్తలను బట్టి ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటేకూడా రైతులుతక్కువ ధరలకు ధాన్యాన్ని అమ్ముకోవలసి వస్తున్నది.

ఈ పరిస్థితిని నివారించి రైతు నష్టపడకుండా చూడటం అవసరం. ప్రభుత్వం ప్రకటించినట్లు పెద్ద యెత్తున కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుజేసి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు ధాన్యాన్ని కొనాలి. తేమ ఎక్కువ వున్నదని, గడ్డి, గాబరు వున్నదని ఆహార కార్పొరేషన్ అధికారులు ధాన్యం ధరలలో కోత పెట్టకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా వుంది.

రాష్ట్రమంతటినీ ఒకే ఆహార మండలంగా చేయడంతో ప్రభుత్వ ధాన్య సేకరణ లక్ష్యం దెబ్బతినకుండా జాగ్రత్త పడాలి. రాష్ట్రంలో ఈ ఏడాది కేంద్రం నిర్ణయించిన 9 లక్షల టన్నుల బియ్యాన్నిగాక, ఇంకా ఎక్కువగా సేకరించడానికి చక్కటి అవకాశం ఏర్పడింది. పట్టణాలలోనూ, పల్లెప్రాంతాలలోనూ చౌక డిపోలద్వారా ఈ నాటికన్నా తక్కువ ధరలకే బియ్యాన్ని సప్లయి చేయడానికి వీలవుతుందికూడాను. ప్రభుత్వం ఈ విషయాన్ని గమనంలో వుంచుకోవడం, అందుకు అవసరమైన చర్యలు చేబట్టటం అవసరం.

ఇందుతోపాటు సరిహద్దు జిల్లాలలో చెక్‌పోస్టులను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలి. ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా జరగకుండా చూడాలి. బియ్యం సరిహద్దు జిల్లాలకు చేర్చి,అక్కడ ఎక్కువగా నిల్వ చేయడాన్ని నిరోధించాలి. అలాగే వివిధ జిల్లాలలో న్యాయవారులవద్ద, మిల్లర్లవద్ద వున్న స్టాకుల వివరాలను పేర్కొనిస్తూ, వాటిని జాగ్రత్తగా కనిపెడుతూ వుండాలి.

పైన పేర్కొన్న చర్యలు కట్టుదిట్టంగా తీసుకోవడంపై ప్రభుత్వ నిర్ణయం మంచి చెడ్డలు ఆధారపడుతాయి.

అనంతపురంజిల్లాలో భారీవర్షాలు పంటలకు నష్టం

అనంతపురం నవంబరు 1

ఆనంతపురం జిల్లా అంతటా మొన్నరాత్రి భారీ వర్షాలు కురిశాయి. ఉరవకొండ మీద హోళగుంద, కుందుర్తి, రాకెట్లపల్లి, ఉరవకొండ, కనేకల్ మండలాలలో ఎడతెగని వర్షం కురిసింది. ఇంత పెద్ద కరువు గత 4 సంవత్సరాలలో ఎప్పుడూ మాకలేదు. జొన్నపంట, పత్తిపంట, కందిపంట అంటే పెట్టుకున్న పంటలు కి పడిపోయాయి. అనంతపురం జిల్లాలో చిత్రావతి దాపులో 200 వూళ్ళు మునిగిపోయాయి అనేక గ్రామాలలో మిట్టి మిద్దెలు కూలి పోయాయి గ్రామీణ ప్రాంతాలలో అనేక మట్టి మిద్దెలు కూలుతున్నాయి.

పశ్చిమాన కొండాపురానికి రాకపోకలు యిచ్చట్లనే తయారయ్యాయి

పంటలు దాదాపు పెరుగుతాయి. గిరుడబీ దాదాపు పోయినట్టే. పైగా రంగం నిరాశలు గురి చేస్తున్నాయి. ఇప్పుడు పరిస్థితి ఎలా వుంటుందో అనేది ఇంకా తెలియకుండా వున్నది.

భారత్ - అమెరికా సంయుక్త ప్రకటన ఘాతుక స్వభావ స్వరూపాలు

భారత్ - అమెరికా జాయింట్ కమిషన్ అక్టోబరు 7 న తన సంయుక్త ప్రకటనను విడుదల చేసింది. అందులో మూడు వాక్యాలు మొదటి అమెరికా అధ్యక్షుడు నిక్సన్ పాకిస్తాన్‌పై సమరశంఖం పూరించి, తన భారత్ వ్యతిరేకతను రద్దు చేసుకున్నాడు దానిన్నే, ప్రధాని ఇందిరా గాంధీ ఘనత వహించి మరిచింది. అయినా యివేవీ మాకు జాయింట్ కమిషన్‌కు సంబంధించిన కాలేదు. అలాగే భారత విదేశాంగమంత్రి వై. బి. చవాన్‌గారి పర్యటనకు బాగా హడావుడిలేకుండా పోయాయి జాయింట్ కమిషన్ సమావేశానికి వాషింగ్టన్ వెళ్ళక, చవాన్‌గారు తన హడావుడి కొంతదాటి "విజిట్ పంపించాలి సమితి ప్రైవేటు సమావేశాలు... తియ్యని మాటలు" మాట్లాడారు." పోర్టు కూడా భారతదేశాన్ని తిరస్కారభావంతో చూడలని నా ఉద్దేశం కాదు' అని చెప్పారు దారిదీపం, ప్రపంచంలో భారతదేశ పర్యటనకు అవకాశాన్ని పునరుద్ధరించారు.

కిసింజరు తన వంతుగా, భారత - అమెరికాల మధ్య "పెద్ద వైరుధ్యాలంటూ ఏమీ లేవు" అన్నాడు. చవాన్‌గారు "రెండు దేశాలకూ ఉమ్మడి ప్రయోజనాలున్నాయి" అనీ "వాస్తవిక మన అవసరం వుంది. మనకి వాస్తవ అవసరముంది" అనీ సెలవిచ్చారు

వెనైంబడునాటి వివరణం, ఆకొబడునాటి కల్లా సరిసంగా మారింది. అనంతరమాంతరాలు యీ క్రింద పొందుపరుస్తున్నాను.

అసలీ కమిషన్ సమావేశం గత మార్చిలో జరుగుతుంది. కాని, ఫిబ్రవరిలో ఎప్పుడయితే పాకిస్తాన్‌కు అయుధాల సరఫరాపై నిషేధాన్ని అమెరికా తొలగించిందో, అప్పుడు ఆ సమావేశం రద్దు చెయ్యబడింది భారతదేశ కరవసనకు కరవసనగా అది రద్దు చెయ్యబడింది.

కనైతే, జూలైలో, మరింత "వరిణం" మైత్రి కొరకు చవాన్ విజ్ఞప్తి చేశారు.

ఆ మూడున కొనసాగ "దేశము వేసి యున్నా" అని అమెరికా పౌత్య ప్రతినిధి పిలియం కర్స్‌బే అన్నాడు.

భారత్ నుండి 'స్నేహ సందేశాలు'

జులైలో, చవాన్ యూ అక్టోబరు సమావేశాన్ని ప్రతిపాదించారు బహుశా యాదృచ్ఛికమో ఏమోగాని, ఎయిడ్ కన్సర్టియం రెండవ సారి అమెరికన్ కాంగ్రెస్‌కు అమెరికా "యుద్ధపరిధి భారతీయ, అక్కడి రాజకీయ పరిస్థితి ఏమైనప్పటికీ సహాయం చెయ్యడానికి సుముఖంగావుంది, తారా దుతలే పాకిస్తానీయ అయుధాల సరఫరాపై నిషేధాన్ని అమెరికా తొలగించిందో, అప్పుడు ఆ సమావేశం రద్దు చెయ్యబడింది భారతదేశ కరవసనకు కరవసనగా అది రద్దు చెయ్యబడింది.

కనైతే, జూలైలో, మరింత "వరిణం" మైత్రి కొరకు చవాన్ విజ్ఞప్తి చేశారు.

ఆ మూడున కొనసాగ "దేశము వేసి యున్నా" అని అమెరికా పౌత్య ప్రతినిధి పిలియం కర్స్‌బే అన్నాడు.

భారత్ నుండి 'స్నేహ సందేశాలు'

జులైలో, చవాన్ యూ అక్టోబరు సమావేశాన్ని ప్రతిపాదించారు బహుశా యాదృచ్ఛికమో ఏమోగాని, ఎయిడ్ కన్సర్టియం రెండవ సారి అమెరికన్ కాంగ్రెస్‌కు అమెరికా "యుద్ధపరిధి భారతీయ, అక్కడి రాజకీయ పరిస్థితి ఏమైనప్పటికీ సహాయం చెయ్యడానికి సుముఖంగావుంది, తారా దుతలే పాకిస్తానీయ అయుధాల సరఫరాపై నిషేధాన్ని అమెరికా తొలగించిందో, అప్పుడు ఆ సమావేశం రద్దు చెయ్యబడింది భారతదేశ కరవసనకు కరవసనగా అది రద్దు చెయ్యబడింది.

కనైతే, జూలైలో, మరింత "వరిణం" మైత్రి కొరకు చవాన్ విజ్ఞప్తి చేశారు.

ఆ మూడున కొనసాగ "దేశము వేసి యున్నా" అని అమెరికా పౌత్య ప్రతినిధి పిలియం కర్స్‌బే అన్నాడు.

భారత్ నుండి 'స్నేహ సందేశాలు'

జులైలో, చవాన్ యూ అక్టోబరు సమావేశాన్ని ప్రతిపాదించారు బహుశా యాదృచ్ఛికమో ఏమోగాని, ఎయిడ్ కన్సర్టియం రెండవ సారి అమెరికన్ కాంగ్రెస్‌కు అమెరికా "యుద్ధపరిధి భారతీయ, అక్కడి రాజకీయ పరిస్థితి ఏమైనప్పటికీ సహాయం చెయ్యడానికి సుముఖంగావుంది, తారా

శ్రీ జి. జె. రామారావు

సంయుక్త ప్రకటన సారాంశం అగస్టు 8 వ తేదీ ఎకనమిక్ టైమ్స్‌లో ప్రచురింపబడింది. అందులో సారాంశం ఒక్కటే పొరపాటు వుంది. అస్థిరత్వ ప్రీమతి అనేందుకు బదులు "అవెరసి హారిమన్" : అనివ్రాసింది.

మాను నుండి రూపాయి సంబంధాన్ని వీడగొట్టాలన్న అర్థిక మంత్రిత్వశాఖ అభిప్రాయపడుతున్నట్లు కూడా వార్తలు వెలువడ్డాయి.

ఎప్పటిలా మామూలుగా మహా సంరంభంగా జరిగింది వాషింగ్టన్ నుండి అప్పుడే దిగిన అర్థిక మంత్రి సి. సుబ్రహ్మణ్యం పి.ఎల్ 480 ని గురించి ఎంతో విజ్ఞానంతో గంభీరంగా మాటాడడం. ఢిల్లీ నుండి తిరిగి వచ్చిన చవాన్ "అర్థిక సహకారం లేకుండా రాజకీయ సంప్రదింపులు" అంటూ సూత్రీకరించాడు.

బరాత్ తెంచి పోట్టు వరుడుపోతున్నాడు, ఇందిరాగాంధీ పూపైన జవాబు యివ్వని జరిగిన లాయిడ్ కమిషన్ ఎని ముందుకు సాగుతూనే వుంది. విస్టెంబరు 24 న పారిస్‌లో రూపాయి సంబంధం త్రెండ పడి పి. అంటె, మిగిలిన కరెన్సీలతోపాటు ముఖ్యంగా డాలరుతో ముడిపెట్టబడింది. మరోవిధంగా, మన ఎగుమతుల ప్రయోజనార్థం రూపాయి విలువ తగ్గించబడింది. అప్పటికి సంయుక్త ప్రకటన తయారైంది.

"హక్కులనికి, నేటి, రేపటి కర్మల వర్తమాన సంబంధించిన రేపటి సంయుక్తప్రకటన గత జులైలోనే తయారు చెయ్యబడింది" (సేదమిస్, అక్టోబర్ 7)

అక్టోబరు 6 న, జాయింటు కమిషన్ సమావేశమైంది అమెరికా వ్యవహారాల మంత్రి జోసెఫ్ సిస్కో. 480 గోధుమ కేటాయింపుల విషయంలో ఒప్పందం కుదుర్చుకోవడమే ఒక బృందం భారతదేశం వెళ్ళబోతున్నట్లు ప్రకటి చాడు.

ఒకరోజు తర్వాత, అంతకు ముందే తయారుచెయ్యబడిన సంయుక్త ప్రకటన తిరిగి చెయ్యబడింది "మరింత పరిణత వాస్తవికవాదాన్ని చిహ్నంగా అభినందింపబడింది

చేదు వాస్తవాలు

పట్టణ సరైనదే పేరే అర్థంలోనే అయినప్పటికీ - భారతదేశం వాస్తవాలను ఎదుర్కోవాలి అవెంత చేదుగా ఉన్నప్పటికీ ఎందుకంటే, 1 కోటి 38 లక్షల ఆలస్య బిడ్డెలుతో డిగోగార్షియా పైనికి స్థావరం మన కళ్ళఎదుట పొందన్నదొక వాస్తవం. వాటిన్నిటిని అయుధాల సంపత్తి అడుగుతోందన్నది మరో యదార్థం.

భారతీయ బడా బూర్జువా వర్గానికి చీకు కట్టిసట్లయినాలేకపోవడం, ముందుచూపుతో సంగా కనిపించక మానదు సంయుక్త ప్రకటనను వాళ్ళు తెగ పొగిడేస్తున్నారు. ఎందుకో, త్వరలోనే మనం చూద్దాం.

సంయుక్త ప్రకటన, రెండు దేశాంతర్వ్యాపారాలు మూడు రంగాల్లో సహకారం కొనసాగించాలని పేర్కొంది:

1. వర్తకం. పెట్టుబడులు.
2. సైన్సు, టెక్నాలజీ
3. సంస్కృతి, విద్య.

అమెరికన్ యంత్రాంగ, "ఉన్నత సాంకేతిక ఉత్పత్తులు" ఎగుమతులను విస్తృతపరచుకోవడం ద్వారా ద్విపక్ష వాణిజ్య లక్ష్యంగా ఎంచుకోబడింది అయితే, చివరకు, "ఉన్నత సాంకేతిక పరిజ్ఞానం" కాస్త దాని ద్వారా లభించే "ఉత్పత్తులే," అహారం, ఎరువులతోపాటు దిగుమతి అవుతాయని కేవలే చెప్పనక్కర్లేదు

యిందులో గమనించాల్సినముఖ్యాంశ మేటంటి

అయితే, యీ సంయుక్త ప్రకటన అంతా వెలికి కూడా, చిరకాలంగా కొనసాగుతున్న భారతదేశ పరేశ వాణిజ్యలోటును లగ్గించే మాటనే కనిపించదు. ఈ లోటుకు అహార పదార్థాల దిగుమతులే ప్రధాన కారణమన్న సంగతి అందరికీ తెలిసినదే. అహార పదార్థాల దిగుమతులను బంద్ చేసే విషయమే భారతదేశం ఆలోచించడం లేదు సరికదా, విదేశ వాణిజ్య లోటు దీర్చడానికి కొంత పాటు అత్యవసరంగా కొనసాగుతే దిన్న మాటే. అమెరికా యిచ్చే సహాయం కూడా, వాస్తవ వాణిజ్యంలో జరగాల్సిన నష్టం పరిగణనలోకి తెలిసినదే

అధికార సాధనం అహారం

అహారానికి అర్థిక సహాయానికి యిం ప్రయోజనాలూ ప్రముఖాలూ వున్నాయి. గత ఫిబ్రవరిలో అమెరికా వ్యవసాయశాఖ మంత్రి ఎర్ల్ బట్జ్ అన్నట్లు, "అంతర్జాతీయ సంబంధాలలో అహారం ఒక 'అధికార సాధనం'గా పరిణమించింది కొన్ని దేశాలను...అమెరికా ప్రయోజనాలకు లోబ్పేందుకు అ సాధనాన్ని వాడుకోవచ్చు

పి ఐ ఏ వాళ్ళ 52 పేజీల రహస్య వివరం. అహార సరఫరా కొరతను అమెరికా తన ప్రయోజనాలకు అనుగుణంగా వాడుకోవచ్చునని (కాలోడే సంవత్సరం కొరత వుత్పన్నమవుతుందని అంచనా), మిగిలిన ప్రపంచంపై తన అభిప్రాయాలను రుద్దడానికి కూడా వాడుకోవచ్చునని, యింతకుముందే నివేదిక చెప్పింది."

(ఎకనామిక్ టైమ్స్ అక్టోబర్ 15)

పరోక్షానికి సంబంధించి సంతవరకు మాజీ ఉపమంత్రి జార్జి బాల్ చెప్పిన సంబంధాల కమిటీ ముందు 1975 జూన్‌లో సూచిస్తూ "స్నేహంగావుండే ప్రభుత్వాలను ఎదిరించాలంటేతండ్రానికి ఉద్దేశించబడిన 'లంచాలతో' అమెరికా విదేశాలకు చేసే అర్థిక సహాయం బాడి పుంటుంది" అని చెప్పారు (ఎకనామిక్ టైమ్స్ జూన్ 5).

వాణిజ్య వస్తువులకు చేసుకోబడిన ఏర్పాటులో యీ కిటుకులన్నీ వున్నాయి. పోతే, పెట్టుబడి మాటేమిటి

సంయుక్త ప్రకటన ద్వారా, భారతదేశం అధిక ఎగుమతి అవకాశాలు గల వస్తూత్పత్తి రంగాలపై కొత్త సాంకేతిక పరిజ్ఞానం అవసరమైన రంగాల్లోను" అమెరికన్ పెట్టుబడులు ద్వారాలు బార్లా తెరిచి నట్టయింది. ఆ మాటకొస్తే అధిక ఎగుమతులకు అవకాశమున్నదిగా ఏ పరిశ్రమనైనా పేర్కొనవచ్చు ఎంత మెత్తగా చెప్పాలన్నా కూడా. (జ్యాంగ బద్దంగా ఎన్ను కోబడిన) ప్రభుత్వాలను అస్థిర పరచే బహుళజాతి కార్పొరేషన్లకు బహిరంగంగా స్వాగతం చెప్పడమే తప్ప, అది వేరేమీ కాదు

బహుళజాతి కార్పొరేషన్లకు బరాబరులు

36 బహుళజాతి కార్పొరేషన్ల వ్యవహారాలను పరిశీలించినప్పుడు, అవి "విదేశీ స్వదేశీ రాజకీయ వ్యవస్థలకు అట్టబద్ధంగా అనండి. చట్ట ఎదుగ్గంగా అనండి.....గత దశాబ్ద కాలంలో, 100 మిలియన్ డాలర్లకు పైగా చెల్లించాయి" అని ఒక అమెరికన్ అధికారి వివేదికవల్ల తెలియవస్తోంది. (ఎకనమిక్ టైమ్స్, ఆగస్టు 4).

ఈ పెట్టుబడుల హ్యూహాన్ని, రూపాంతరించేందుకుగాను ఒక సంయుక్త వాణిజ్య

(మిగతా 3 వ పేజీలో)

బందరులో అంటు వ్యాధులు

బందరు, నవంబరు 1

తీవ్రతరమవడాల కారణంగాకృష్ణాజిల్లాబందరులో ఇప్పుడు కూలిపోతున్నాయి అంటువ్యాధులు ప్రబలిపోతున్నాయి. తాలూకాలోని అనేక గ్రామాలలో వరిపైరు దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది.

గత 20 రోజులుగా ఎడతెరిపి లేకుండా బందరు పట్టణంలో, తాలూకాలో వర్షం పడుతూనే వుంది.

పట్టణంలో పల్లపుప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మురుగునీరుపోయే మార్గాలు లేనందువల్ల నీరు నిల్వవుండి యిళ్ళగోడలు నానిపోయి కూలిపోతున్నాయి.

జలమయమైన వీధి, సర్కిల్ వీధి, ఇసకపర్రు వంగాయంటపాలెం తదితర వీధుల్లో ఇళ్ళన్నిపాత చైనందువల్ల చాలా నష్టానికి గురవుతున్నాయి.

నీరు నిల్వవుండటం, తేమ, ఉరిదవల్ల రోగులు, ఈగలు పెరిగి తీవ్రంగా పెరిగి జ్వరాలు, విరోచనాలు అధికం జబ్బులు, అంటువ్యాధులు ప్రబలుతున్నాయి.

ప్రతినిత్యం వర్షాలుపడుతూనే వున్నందువల్ల పనులులేక పేద ప్రజలు పస్తాలు గురి కావలసిన పరిస్థితికూడా ఏర్పడింది.

తాలూకాలో ఎంత నిర్లక్ష్యంగా వున్నా, రోగాలు ప్రబలకుండా నివారణ చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యతని ప్రజలు గుర్తించాలని పరిశీలకులు తెలియజేశారు.

వచ్చే 4 సంవత్సరాల్లో శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి

ముఖ్యమంత్రి ఆశాభావం

కర్నూలు నవంబరు 1

వచ్చే 4 సంవత్సరాల్లో శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు పూర్తి కాగలదని విశ్వసిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు చిన్న ముక్కలుగ తెలిపారు.

రాయలసీమ రాజకీయ మహాసభ, సరోజినీదేవి కాంగ్రెసు శిబిరంలో అయన ప్రసంగిస్తూ ప్రజాభీకతర నిధుల నుండి ఈ ప్రాజెక్టుకు కొంత మొత్తం కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం సూచనలిస్తుందని అయన తెలిపారు.

సభకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలమాదనెని వెంకటనారాయణ అధ్యక్షత వహించారు.

ఈ ప్రాజెక్టును పూర్తిచేయడానికి అవసరమైన నిధులను సమకూర్చడానికి పోటీ అరబియా ప్రభుత్వం అంగీకరించిందని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత సంవత్సరంలో రు 12 కోట్లు, వచ్చే సంవత్సరం రు. 20 కోట్లు ఈ ప్రాజెక్టుకు ఖర్చు చేస్తుందని తెలిపారు. వచ్చే 4 సంవత్సరాల్లో ప్రాజెక్టును పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడతాయని అన్నారు.

ఈ ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామిక, వ్యవసాయాభివృద్ధికి 800 మెగావాట్ల విద్యుత్ అభివృద్ధి కలుగుతుందని అన్నారు

ఇటీవల కురిసిన భారీవర్షాల మూలంగా పంటల పరిస్థితి బాగా లేదనీ, అనంతపురం జిల్లా పెనుగొండలో పంటలు బాగా దెబ్బతిన్నాయని అన్నారు.

అవసరమైనచోట్ల వాణిజ్య పంట పన్ను మాఫీ కిస్తూ రిమిషన్ ఇవ్వాలని, వాస్తవాలు లోడ్డుమీ త్వరితంగా పూర్తిచేయాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు

అంటేగాకుండా ఇప్పుడారిపోయి నష్టపడిన వారికి సహాయం చేయాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు.

రోడ్లు మరమత్తులు రు. 2 కోటు కేటాయింపు జరిపినట్లు కూడా అయన తెలిపారు

వాణికి ముఖ్యసభకు రాయలసీమలోని రాయలు జిల్లాల నుండి దాదాపు 300 మంది ప్రతినిధులు హాజరయ్యారు

సభలో ప్రజాని 20 అంశాల ఆర్థిక కార్యక్రమానికి సంతోషాలు తెలుపుతూ, గోదావరి నదీజలాల విషయంలో సామరస్య పూర్వకంగా పరిష్కారాన్ని సాధించిన ముఖ్యమంత్రిని అభినందిస్తూ తీర్మానించారు.

బెరైట్సు గనుల జాతీయం

కడప జిల్లాలోని బెరైట్సు నిల్వలు ఉత్పత్తులకి చెందినవిగా, ఈ గనులను యిప్పటికి ప్యక్తులకు లీజుకు యివ్వకుండా జాతీయం చేయాలని ముఖ్యమంత్రి అన్నారు.

బూగర్భ జలాలను సర్వే చేసే దుకు నీటి వనరుల అభివృద్ధి సంస్థను త్వరలో ఏర్పాటుచేయడం జరుగుతుందని తెల్పారు.

దశలవారీగా మద్యనిషేధం

రాష్ట్రంలో దశలవారీగా మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలియచేశారు

ఉన్నతాధికారులో ప్రాగుడు 'ప్యాషన్'గా పరిణమించినందుకు అయన వివారాన్ని వ్యక్తం చేశారు.

నాయి అమ్మకాలద్వారా పన్నుల్లో ఆదాయం రు. 62 కోట్లనుండి రు. 82 కోట్లకు పెరిగినప్పటికీ, ప్రాగుడువ్యసనంవల్లఅనేక కుటుంబాలు నష్టపోతున్నాయన్న విషయం మరచిపోరాదనిన అన్నారు.

ప్రపంచ బ్యాంకు బృందం పర్యటన

జాతీయ ఎత్తివాల విధానం అధ్యయనంపై

ఖమ్మం నవంబరు 1

9 మంది సభ్యులుగల ప్రపంచ బ్యాంకు బృందం ఖమ్మం జిల్లాలోని అశ్వారావుపేటలో రాష్ట్ర ఎత్తివాల పథకాన్ని సందర్శించి, పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో రైతులతో చర్చలు జరిపినట్లు ఒక అధికార ప్రకటన గత రాత్రి తెలిపింది.

తోడ్పాటు సాయకత్వాన వచ్చిన యీ బృందంలోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు వున్నారు.

కలూరు వంటనూరు సమితిలో అభివృద్ధిని సాధిస్తున్న రైతులనుయీబృందంకలుసుకుంటుందని వేసింది అధ్యాపకులు రాష్ట్ర ఎత్తివాల శిక్షణ సంస్థలో అధ్యయనం చేసింది.

ఉత్తమ ఎత్తివాల విధానాన్ని, కార్యక్రమాన్ని అధ్యయనం చేసే ప్రధానపథకంలో వచ్చిన యీబృందం రాష్ట్రాన్ని తత్తలాలార్థ్ రేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం మూడు చిన కొన్ని నిర్దిష్టమైన ప్రతిపాదనలను పరిశీలించింది.

భారత్ - అఫ్ఘన్ సహకారం

కాబూల్, నవంబర్ 1

అన్ని సమయాలలోను పరస్పర సహకారాన్ని కొనసాగించాలనే ద్విపక్ష సంకల్పాన్ని భారత్ - అఫ్ఘనిస్థానాలు పునరుద్ఘాటించాయి.

అఫ్ఘన్ నాయకుల గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో భారత విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ మాట్లాడుతూ అన్ని అంశాలపై రెండు దేశాల మధ్య ఏకాభిప్రాయాలు వున్నాయని చెప్పారు

శ్రీ చవాన్ తర్వాత అఫ్ఘన్ ఉప విదేశాంగ మంత్రి వహీది అబ్దుల్ మాట్లాడుతూ శ్రీ చవాన్ అభిప్రాయాలతో తాను అంగీకరిస్తున్నానన్నారు.

మురికికి నిలయం కర్నూలు పట్టణం

ఆరోగ్యమంత్రి అభిప్రాయం

కర్నూలు, నవంబరు 1

మొత్తం రాష్ట్రంలోమురికికి నిలయమైన పట్టణం కర్నూలుఅనిఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు అభిప్రాయపడ్డారు.

పట్టణంలోని పేద ప్రాంతాలలో,సందు లలోసహా వర్షపుటించిన అనంతరం మొన్న అయన యీ వ్యాఖ్య చేశారు

పౌరుల ప్రయోజనం దృష్ట్యా వెంటనే నర్సులు తీసుకోవలసిందిగా మంత్రి జిల్లా కలెక్టరును, మేయర్‌లకు ఆదేశించారు.

విశాలాంధ్ర సర్క్యులేషన్ పెంపుదలఉద్యమం

ఇప్పటికే 3200 చందాలు చేర్పించిన గుంటూరుజిల్లా

ఈ ఉద్యమ అనుభవాలపై శ్రీ గంగాధరరావు వివరణ

3600 చందాలను చేర్పించడం అత్యధికంగా విశ్వసించుకున్న గుంటూరుజిల్లా సమ్యూనిస్టు సమితి ఇప్పటికే 3200 చందాలను వార్షికపరిచింది ఈ ఉద్యమంలో తమ అనుభవాలనుగూర్చి జిల్లా సమితి కార్యదర్శి శ్రీ వల్లూరి గంగాధరరావు ఇలా తెలియజేస్తున్నారు.

దేశంలో నెర్పడిన మితవాద పతనాదభివృద్ధి నిరోధక శక్తుల ప్రమాదం, భారతదేశం బయటపడుతుంటే సామ్రాజ్యవాద శక్తుల పేరికిస్తున్న మద్దతు అడుగుతున్న పనులు ఈ సంవత్సరంలోనే జరుగుతూ వాటిని కలిగిన 10వ పార్టీ మహాసభ హెచ్చరిక. ఆ సందర్భంలో జరిగిన అభ్యుదయ ప్రజా

సమీకరణ. ఆ తర్వాత అత్యవసర పరిస్థితి, ప్రధాని 20 అంశాల ఆర్థిక కార్యక్రమం, దాని అమలుకు కమ్యూనిస్టుపార్టీ ఎలుగెత్తిన కాంగ్రెసువారితో సహా ఐక్యంగా సాగించిన కృషి, దేశంలో పొసిస్టు ప్రమాదాన్ని గురించి ప్రజలను చైతన్యవంతులను చేస్తున్న ఐటీపలి పాసిస్టు వ్యతిరేక మహాసభలు లాంటి అనేక సంఘటనలు మన ముందున్నాయి

నేటి జాతీయ అంతర్జాతీయ పరిస్థితుల్లో మన జనాభాలో కమ్యూనిస్టు పార్టీకి ప్రత్యేక ప్రతిష్ఠ, విపర సమన్వయంపై కమ్యూనిస్టు పార్టీ దృక్పథాన్ని తెలుసుకుందామని ఉత్సుకత, మనకర్థమవుతుంది. ఈ పరిస్థితులలో కమ్యూనిస్టుపార్టీ యొక్క దిన, వార పత్రికలకు చదువరులను పెంచాలనే సమస్య గత కొంచె వారాలుగా వివిధ స్థాయిలలో మన కమిటీలలో చర్చించబడుతుంది ఈ విషయం సోదర కామ్రేడ్స్‌తో చర్చించినపుడు మనం గట్టిగా కృషిచేస్తే పెంపుదల ఉద్యమం జయప్రదమవుతుంది అని అంటూనే ఏవోఒక పని వత్తిడివల్ల వ్యవధి చాలులేదని చాలవేస్తున్నవారూ వున్నారు. కార్యకర్తలు, నాయకులు అంతా కలసి దళంగా తిరిగితే భాగుంటుందని సూచనలు చేసినవారూ వున్నారు. వాస్తవానికి ఈ విషయంలో మా సూచనలకు ప్రోత్సాహాన్నిచ్చి కార్యకర్తలందరూ దళాలుగా కదులు ఉత్సు లోడ్డడి ఆవరణలో పెట్టించిన కామ్రేడ్ దాసరి నాగభూషణరావుగార్ని, వస్తం ఎదుతున్నప్పటికి దళాలుగా తిరిగి ఎట్టుదలతో ఈ వుద్యమాన్ని కొనసాగించిన కామ్రేడ్స్ కనపర్తి నాయ్యి జి. వి. కృష్ణారావు, జి. సూర్యం తదితర కామ్రేడ్స్ అందరూ అభినందనీయులు. దాదాపుల్లో కామ్రేడ్ మస్తాన్‌రావు చిలకలూరిపేటలో కామ్రేడ్ నర్సింగరావు కొల్లూరు ఎంటర్ కామ్రేడ్ యస్. వి. యార్. నారాయణగార్లు చూపిన దారిన జిల్లా అంతటను కదిలించుటకు ఎంతో తోడ్పడింది. వారి కృషి అభినందనీయం.

పెంపుల అనుభవాన్ని అందరికంటేకంటే ఇంత పెద్దసంఖ్యలో ఉంటుంది అని అనుకోలేదు. ఎవరు వస్తారు వారిని కలసి ప్రత్యేకంగా మాట్లాడి రాజకీయపరిస్థితులు కమ్యూనిస్టుపార్టీ పైపుకని తెలుసుకోండి. అని అడుగుతూంటే వివరాలిచ్చిన వారి సంఖ్య బహు అధికం అయితే ఈ సందర్భంలోవారుచేసినకొన్నివ్యాఖ్యానాలకూడా గమనంలో వుంచుకొని పత్రిక నిర్వహణకోసం విపరీతమైన మార్పులు తేవాలి ముఖ్యంగా కమ్యూనిస్టుపార్టీ వాళ్ళతో అన్న మిగతావారు

పుంచడమేనని, "జాతీయ అంతర్జాతీయ వార్తల కొరకు మరొక పత్రిక చదువక తప్పకపోవడమే ఇదని వారిలో వుంది కాని చదవక తప్పదాన్నిగా ఉన్నాక కొంత మందికి కలవగా ఇతర పత్రికల కంటే మన పత్రిక

క్రీడారంగం

రాష్ట్రగ్రామీణ ఫుట్‌బాల్ విజేతగా విశాఖజిల్లా జట్టు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ నవంబరు 1

మూడవ అంతర్ జిల్లా గ్రామీణ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఫైనల్స్‌లో విశాఖ పట్నంజిల్లా జట్టు విజయం సాధించింది.

ఫైనల్స్‌లో విశాఖ నెల్లూరు జట్టును ఒకే ఒక గోలుతో ఓడించింది.

అదనపు సమయంలో యీ గోల్‌ను సాధించింది.

విశాఖ జట్టు కెప్టెన్ శ్రీ కె వీరబాబు యీ గోల్‌ను సాధించాడు, వీరబాబు యీ టోర్నమెంట్‌లో మొత్తం 10 గోల్స్ సాధించాడు

అర్ సత్యనారాయణమూర్తి, కె. త్రినాథరావు, బి సూర్యప్రకాశరావు కె. త్రినాథ్ కుమార్, సిహెచ్ ముత్యాలరావు జి నాగేశ్వరరావు, ఎ కృష్ణ వి వీరబాబు, కె అప్పారావు, యస్. రామకృష్ణరావు, వి. ప్రభాకరరావులు విజేతజట్టు సభ్యులు.

కరీంనగర్ జట్టు వరంగల్ జట్టును ఓడించి మూడవ స్థానాన్ని ఆక్రమించింది.

వెంకటర్ అధినేత శ్రీ జి. వి. రావు అధ్యక్షత జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ శివకుమార్‌లాల్, జిల్లాకలెక్టరు శ్రీ యస్. సంతానం క్రీడాకారులను అభినందించారు

క్షణ శిక్షణకి ఎన్నుకొన్న 25 మంది క్రీడాకారులను స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ వి. యస్ వి ప్రసాద్ ప్రకటించారు. శ్రీమతి పద్మలత సంతానం క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ యస్. వి ఆర్. వీరరి వందన సమర్పణ చేశారు

పోటీలు వాయిదా

విజయవాడ నవంబరు 1

నవంబరు 7 వ తేదీన ఎడా ఎవర్సిన పున్నందు వలన 7 8, 9 తేదీలలో జరగవలసిన పోటీలు యీనెల 13, 14 15, 16 తేదీలకు మార్చడం జరిగింది;

అటల పోటీలకు ఎంట్రీలు నేడు నవంబరు 5 వ తేదీ వరకు పొడిగించి బడిందని విజయవాడ పట్టణ యువజన సమన్వయ సాధన కార్యదర్శి శ్రీ కే. సేవ్‌బాబు దొక ప్రకటనలో తెలియజేశారు.

కెప్టెన్‌గా బేడీ

నాగపూర్, అక్టోబరు 31

ఢాకాలో ప్రస్తుతం నిర్వహిస్తున్న శ్రీలంక క్రికెట్‌జట్టులో ఆదే దినాన్ టీమ్‌కు మొదటి రెండు మాచెస్‌కు కెప్టెన్‌గా దిలీప్ సర్దేశాయ్ నేడు నియమించ బడ్డారు

సెంట్రల్ జోన్‌చే 90 పరుగులు

కాన్పూరు, నవంబరు 1

శ్రీలంక - సెంట్రల్ జోన్ మధ్య ఇక్కడి జరుగుతున్న మూడు రోజుల క్రికెట్ మ్యాచ్‌లో నేడు రెండవ రోజు ఆట ముగిసే సమయానికి సెంట్రల్ జోన్ 2 వికెట్ల నష్టానికి 90 పరుగులు సాధించింది.

అంతకు మునుపు శ్రీలంక ఆలౌట్‌కు 189 పరుగులు సాధించింది

మొదటి ఇన్నింగ్స్‌లో సెంట్రల్ జోన్ 197 పరుగులు చేసింది,

జంటనగరాలలో పేదలకై భారీ స్థలాల సేకరణ

హైదరాబాద్ అభివృద్ధి సంస్థను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడి

హైదరాబాద్, నవంబరు 1

పేద ప్రజల సౌకర్యార్థం హైదరాబాదు, సికింద్రాబాద్ జంటనగరాలలో భారీ స్థలాలు పెద్ద యెత్తున సేకరించి భవనాలు నిర్మించాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నదని హైదరాబాద్ పట్టణాభివృద్ధి సంస్థను వేడుకుడి ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు తెలియజేశారు.

నగరాన్ని ఒక ప్రమాణపత్రి ప్రకారం అభివృద్ధిపరచవలసిన అవసరాలను నొక్కి చెబుతూ పట్టణాభివృద్ధి సంస్థను హైదరాబాద్ అభివృద్ధికి కేటాయించిన రు 10 కోట్లలో రు 5 కోట్లను హైదరాబాద్ అభివృద్ధిసంస్థకు బదిలీచేయటం జరుగుతుందన్నారు

గృహనిర్మాణాభివృద్ధికార్పొరేషన్ మంచి లక్షించే కనుగుతో పేదప్రజల గృహనిర్మాణాన్ని చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు.

హైదరాబాద్ పట్టణ అభివృద్ధి సంస్థను దారిద్ర్యాత్మక దార్మికారి వద్ద ప్రారంభించడం జరిగింది. 400 సంవత్సరాల క్రితం ఇక్కడి నుంచే గోల్కొండ నవాబులైన కుతుబ్ షాహీలు నగర నిర్మాణాన్ని ప్రారంభించారు.

రాష్ట్ర రాజధాని అందమైన నగరంగా తీర్చి దిద్దాలంటు అన్ని వసతులు కలిపిస్తుంగా సమన్వయ వైఖరి అనుసరించాలని శ్రీ ఎంగళరావు అన్నారు.

నగర అభివృద్ధితోపాటు మురికివాడల తొలగింపు కార్యక్రమాన్ని కూడా చేపట్టాలని అన్నారు.

నగరంలో రింగ్‌రోడ్‌ల నిర్మాణం వీటి వరవరా పథకం చేపట్టడంతోపాటు భవనాల నిర్మాణ సమయ మందు కూడా అభివృద్ధి సంస్థ పరిశీలించాలని అన్నారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మున్సిపల్ శాఖామంత్రి శ్రీ ఉల్లా సుబ్బారాయుడు మాట్లాడుతూ మునిసిపాలిటీలకు నిధులు కేటాయించటం పై అభివృద్ధిసంస్థ తుదిదిర్లాయకసంస్థ కాకపోతే నగర అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు వాతావరణ కాలుష్యం, ఇదుకు ముందయిన సమస్యలు తలెత్తుతాయని శ్రీ సుబ్బారాయుడు అన్నారు.

నగరంలో పేదలకు ఇండ్ల స్థలాలు వెంటనే కొత్త మురికివాడలు తలెత్తకుండా చూడాలి దారిలోయాడని చెప్పారు.

కామన్ మార్కెట్‌తో సహకారం

న్యూఢిల్లీ నవంబర్ 1

భారత్ - యూరప్ కామన్ మార్కెట్ దేశాల మధ్య వాణిజ్యక, సాంకేతిక రంగాలలో సహకారంపై సరిత్రమలమంత్రి శ్రీ టి ఎ పాయ్ యీ రోజు ఉదయం బ్రస్సెల్స్‌లో కామన్ మార్కెట్ పరిశ్రమల కమిషనర్ స్పిల్లతో చర్చించారు.

భారత ప్రభుత్వ దేశాలలో పరిశ్రమల అభివృద్ధి సాధించాలని బి రా.వ. నిర్ణయం అమలు పూర్వరంగంలో సహకారంపై చర్చలు జరిగాయి చర్చలలో భారతీయ రాయబారి శ్రీ కె పి. లాల్ కూడా పాల్గొన్నారు

సహకారంపై నూతన రుణాలను అధ్యయనం చేసేందుకు కార్క్ - ఇ ఇ ఇ ఉమ్మడి అధ్యయన బృందాన్ని నెలకొల్పవచ్చును.

బొంబాయి-మద్రాసు రైళ్ళ పునరుద్ధరణ

హైదరాబాద్, నవంబరు 1

దక్షిణ మధ్యరైల్వే షోలాపూర్ - వాడి సెక్షన్ నాగపూర్ బొరోటి స్టేషన్లమధ్య జరిగిన విధ్వంసం వల్ల నిన్న నిలిచిపోగా రాక పోకలకు అంతరాయం కలిగించిన రైలుమార్గం నేటి ఉదయానికి పునరుద్ధరించ బడినట్లు రైల్వే వర్తకా ప్రకటన నేడిక్కడ తెలిపింది.

మద్రాసు - బొంబాయి, సికింద్రాబాద్ - బొంబాయి మధ్య రైళ్ళన్నీ నేడు తిరిగి పునరుద్ధరించ బడ్డాయి.

నిన్న మద్రాసు మండి బయల్దేరి మార్గం మళ్ళించబడిన మద్రాసు - దాదర్ ఎక్స్‌ప్రెస్ నేడు సికింద్రాబాద్ చేరి, వాడిమీదుగా బొంబాయికి బయల్దేరింది

గూడూరు బలార్షామిదుగా నిన్నమార్గం మళ్ళించబడిన మద్రాసు - బొంబాయి మెయిల్ బొంబాయి చేరుకునేందుకు తిరిగి కాకినాడ, వాడిమీదుగానే పాత మార్గంలోనే మళ్ళించ బడింది,

యూరప్‌లో అమెరికాపాత్రకు చైనాతో డ్వాటు

పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ ప్రకటన

పెకింగ్, నవంబరు 1

అమెరికా, యూరపల మధ్య పట్నిహిత సైనిక సహకారంపట్ల చైనా బాలా వ్యతిరేకంగా వున్నదని పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ హెల్మాట్ స్మిట్ నిన్న అన్నారు

అమెరికాపట్ల చైనా ఎటువంటి ప్రతికూల వ్యాఖ్యలను చేయలేదని, ఇటీవల వచ్చిన ఎత్తికా వార్తలను బట్టి చైనా వైఖరి వున్నదని పెకింగ్ గ్రేట్ హాలు ప్రతికా గోష్ఠిలో మాట్లాడుతూ స్మిట్ అన్నారు.

నాటోకూటమి దేశాల రక్షణ వాదభాన్ని, అభ్యంతరం ఎరిసికి ఏర్పడితే యీ పాట వాన్ని ఉపయోగించుకోగల వాటి దేశాల శక్తిని మానసిక కృతనిశ్చయాన్ని చాల జాగ్రత్తగా చైనా ఉప ప్రధాని టెంగ్ సియావో పింగ్‌కు వివరించానని స్మిట్ తెలిపారు.

అదరి సారిగా టెంగ్‌సియావోపింగ్‌తో నిన్న జరిపిన రెండున్నర గంటల చర్చ సంతృప్తికరంగా ప్రపంచ రాజకీయ పరిస్థితి పైన, ఎత్తుగడలపైన చైనా తన అభిప్రాయాన్ని తెలియచేసిందని అయనన్నారు.

అనేక సమస్యలపై టెంగ్‌తో చర్చించానని తెలిపారు. కొన్ని అంశాలపై భేదాభిప్రాయాలు వ్యక్తమైనట్లు తెలుస్తోంది. భేదాభిప్రాయాలున్న అంశాలలో సయోధ్య వాతావరణం ఒకటని పరిశీలకులు భావిస్తున్నారు

చైనా నాయకులలో జరిగిన పరిచయం పైన తర్వాత పరిణామంగా తమ దేశంలో ఎర్పడిందనటానికి టెంగ్‌ను అహ్వానించినన్నారు.

యూరప్‌లోను, అమెరికాలోను సంబంధాలను విస్తృతం చేసుకోవడం చైనా కోరుకుంటుందని సహా యిచ్చినట్లు చెప్పారు

మొన్న ఛైర్మన్ మావోసేటుంగ్‌తో జరిపిన సంభాషణలంటి చాలా సంతోషంగా వున్నానని స్మిట్ అన్నారు

కలుసుకోవడానికి వీలు లేనంత అనారోగ్యకరంగా చౌఎన్‌లై వున్నారని తనకు తెలియచేయటం జరిగిందని అ దు పరిస్థితి అయిన్న కలుసుకోలేక పోయానని స్మిట్ తెలిపారు

టెంగ్ విందు

చాన్సలర్ స్మిట్ గౌరవార్థం టెంగ్ సియావో పింగ్ విందు చేస్తూ యూరప్ యూనియన్, దాని శక్తి అభివృద్ధి చెందుతుంటే ఆకాంక్షను వ్యక్తం చేశారు

మా దృష్టిలో యూరప్ యూనియన్ అభ్యుదయ ప్రాధాన్యత వున్నది యూరోపియన్ వ్యక్తి చారిత్రక అవ పరిణామం బక్కంగా వుండే బలంగా వుండవచ్చును. అ వైక్యంగా వుండిన మంచి అభివృద్ధి అవుతుందని కోరి ఆహ్వానించటమేనని టెంగ్ అన్నారు.

నీట్ వర్యటన పరంపర్యంగా పశ్చిమ జర్మనీ చైనాలు రెండు ఒప్పందాలు చేసుకున్నాయి

వాస్తవాల ఆధారంగా భారత్‌తో సంబంధాలు

భుట్టో ప్రకటన

న్యూఢిల్లీ నవంబరు 1

భారతదేశంపట్ల పాకిస్తాన్ విదేశాంగ విధానం ప్రస్తుత "వాస్తవాలపై" ఆధారపడి వున్నదని పాకిస్తాన్ ప్రధాన మంత్రి భుట్టో నిన్న అన్నారు.

దేశ ప్రజల నుద్దేశించి రేడియోలో ప్రసంగిస్తూ పాకిస్తాన్ విదేశాంగ విధానం విషయంలో అంతర్జాతీయ రోజుకీ భద్రతా సంఘంలో పాకిస్తాన్ స్థానం సంపాదించుటకు నిబద్ధత మని అన్నారు.

అన్ని అగ్రరాజ్యాలలోను, అన్ని అరబ్ దేశాలలోను పాకిస్తానీరు మంచి సంబంధాలున్నాయని, తన ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం విజయవంతమైందనడానికిది నిదర్శనమని పేర్కొన్నారు.

పాకిస్తాన్ అంతరిగిక వ్యవహారాలలో అమెరికా జోక్యం చేసుకోరాదని అయ నన్నారు పాకిస్తాన్‌లో నేషనల్ అవామి పార్టీని నిషేధిస్తు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారమని, దాని ప్రభావం అప్ఘనిస్థాన్‌పై వుండదని అయనన్నారు

పేద దేశాల సహాయ నిధి

రోమ్, నవంబరు 1

పేద దేశాలకు సహాయం చేసేందుకు గాను 120 కోటి డాలర్లు నిధిని ఏర్పాటు చేయటంపై 69 దేశాలు అ గీకరించాయి.

నూతనంగా ఏర్పాటుచేసే అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి నిధి సంస్థ బహుళజాతి సంస్థల యొక్క ప్రత్యేక సంస్థగా వుండాలని, రోమ్‌లో దాని ప్రధాన కార్యాలయం వుండాలని అంగీకరించటం జరిగిందని ఐక్యరాజ్యసమితి వర్గాలు తెలిపాయి

తిరువనంతపురంలో భారీవర్షాలు

పల్లపుప్రాంతాలు జలమయం

తిరువనంతపురం, నవంబరు 1

నిన్నటినుండికురుస్తున్న భారీవర్షాలవల్ల నగరంలోని పల్లపుప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.

తిరువనంతపురం జిల్లాలోని అనేక యితర ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలు పడ్డాయి.

మొత్తం 27 గంటలలో నగరంలో 14 సెం. మీ వర్షం పడినట్లు రికార్డు చేయబడింది ఇక్కడి వాతావరణ పరిశోధన కార్యాలయం సమాచారంబటి వర్షం ఒకటి, రెండు రోజులు కొనసాగవచ్చు నని తెలుస్తోంది.

పేద దేశాల సహాయ నిధి

రోమ్, నవంబరు 1

పేద దేశాలకు సహాయం చేసేందుకు గాను 120 కోటి డాలర్లు నిధిని ఏర్పాటు చేయటంపై 69 దేశాలు అ గీకరించాయి.

నూతనంగా ఏర్పాటుచేసే అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి నిధి సంస్థ బహుళజాతి సంస్థల యొక్క ప్రత్యేక సంస్థగా వుండాలని, రోమ్‌లో దాని ప్రధాన కార్యాలయం వుండాలని అంగీకరించటం జరిగిందని ఐక్యరాజ్యసమితి వర్గాలు తెలిపాయి

లారీ ప్రమాదంలో గని కార్మికుని మృతి

ఇల్లెందు, నవంబరు 1

ఖమ్మం జిల్లా ఇల్లెందు తాలూకా బూర్వల్లి గ్రామమందు దొగుగని కార్మికుడు మారిపాక చినవేంకయ్య పిన్న సాయంత్రం లారీ ప్రమాదంలో చనిపోయాడు అయనకు ఒక భార్య బిడ్డ వున్నారు.

అందునిచే రు. 1 లక్ష

విరాళం : అనుపత్రి నిర్మాణానికి

కర్నూలు, నవంబరు 1

అనంతపురం జిల్లా రాయదుర్గ తాలూకా గోనబావి గ్రామానికి చెందిన 80 ఏళ్ళ అందుకు శ్రీ చినతిమ్మారెడ్డి ఆ గ్రామంలో ఆస్పత్రి ఏర్పాటుకై రు. 1 లక్ష విరాళం అందజేశారు.

కాసనమండలి అధ్యక్షులు శ్రీ ఎస్. వెంకటనుబ్బయ్య మొన్న ఒక సమావేశంలో దాకడి యీ విషయం వెల్లడించారు.

ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు ఆయన ఔదార్యాన్ని ప్రశంసిస్తూ ఆస్పత్రి నిర్మాణానికి, పరుగుంతర్యలకు సందుకు వీలుగా మిగిలిన రు 1 లక్ష విరాళం యివ్వవలసిందిగా ఆ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పోలీసుల శ్రమదాన పథకానికి ప్రారంభోత్సవం

హైదరాబాద్ నవంబరు 1

ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం సందర్భంగా సాంఘిక సంక్షేమ కార్యక్రమం క్రింద నేటి ఉదయం పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ కె రామచంద్రారెడ్డి పోలీసు శ్రమదాన పథకానికి ప్రారంభోత్సవం చేశారు.

నల్గొండలోని అలాగునగర్ గ్రామంలో యీ పథకాన్ని పోలీసు దళం చేపట్టింది

శ్రమదానం ద్వారా యీ దళం రైతుసేవ సౌకర్యాలు, కల్పిస్తుంది రోడ్ల నిర్మాణం చేస్తుంది

పోలీసులు సహజంగా బాగుచేసేవని, కేవలం అరెస్టు చేసేందుకు వచ్చే వారిగానే కనిపించకూడదని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు ప్రజలకు ఎప్పటికప్పుడు సహాయ పడేవారుగా పోలీసులు పేరు సంపాదించాలన్నారు, మాటలకన్నా చేతలే పోలీసుల లక్ష్యంగా వుండాలన్నారు

రాష్ట్రంలో యీ పథకం అమలు జరపబడుతున్న మొట్టమొదటిదైనా యీ చిన్న గ్రామం అలాగునగర్ నగరం పోలీసుల్లో సెంట్రల్ పోలీస్ లైన్స్ సమీపంలో వుంది ఈ పథకం అమలుకు పోలీసులతో గ్రామస్తులుకూడా సహకరించి కృషి చేస్తారు.

అధికారులు, పోలీసులు వారాని కొకసారి రక్తదానం చేస్తారు. 8 హెక్టార్ల భూమిలో ధాన్యం, కూరగాయలు పండించి, సంవత్సరానికి రెండుసార్లు 500 మంది అనాథలతో తలపి పమిష్టగా భోజనాలు చేస్తారు.

సెంట్రల్ పోలీస్ లైన్స్ కమాండెంట్ శ్రీ టి. వెంకట్రమణారెడ్డి యీ సమావేశంలో మాట్లాడుతూ సహజ సమయంలో సంఘసేవలో పోలీసులు పాల్గొంటారన్నారు.

త్వరలో న్యాయశాస్త్రంలో "నాన్ ప్రాక్టీసింగ్ కోర్సు"

ఎలమంచిలి నవంబరు 1

న్యాయశాస్త్రంలో కరస్పాండెంట్సు కోర్సులోపాటుగా మూడు సంవత్సరాల "నాన్ ప్రాక్టీసింగ్ కోర్సు"ను ప్రవేశ పెట్టాలని ఆంధ్రయూనివర్సిటీ నిర్ణయించింది.

ఈ విషయాన్ని అక్టోబరు 30 తేదీన వదవి విరమణ చేస్తున్న న్యాయశాస్త్ర విభాగం ప్రొ॥ డి గోపాలకృష్ణకు వీడ్కోలు సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో ప్రసంగిస్తూ వైస్ చాన్సలర్ శ్రీ యం. ఆర్ అప్పారావు తెలియచేశారు

సముద్ర టామి శాస్త్రంతోపాటు మరి కొన్ని కోర్సులు కూడా ప్రవేశపెట్టడం జరుగుతుందని ఆయన తెల్పారు.

అంతకుముందు వివిధ శాఖల అధ్యాపకులు వైస్‌చాన్సలర్ అధ్యక్షతన సమావేశమయ్యారు.

దశాబ్దాలుగా తెలుగును బోధన భాషగా ప్రవేశపెట్టుటకు చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు

సంయుక్త ప్రకటన

[2వ పేజీ తరువాయి]

సమితి (జె బి పి) ఏర్పాటుచేయబడింది. దీనికి అమెరికన్ (చేంబర్ ఆఫ్ కామర్స్) వాణిజ్య మండలికి చెందిన ఆర్థిక్ ప్రీమన్, మన పిక్కికి చెందిన హారీడ్, మహీంద్రలు సహ అధ్యక్షులుగా వుంటారు అంటే, రండు దేశాలూ చెందిన వ్యాపారరంగ ప్రముఖుల పెట్టుబడుల రక్షణం నిర్ణయిస్తారన్నమాట. అంతకన్న హీనమైన పరిస్థితి ఏమిటంటే, భారతదేశంలోని ప్రభుత్వ రంగం జె బి. పి (సంయుక్త వాణిజ్య సమితి)లో భాగం అవ్వడానికి అ భారతీయ, అమెరికన్ పెట్రోలు ప్రమోషనల్ ప్రభావానికి గురిచెయ్యబడుతుందన్న మాట.

వీటివల్లమూడే నివత్తు సరిపోదన్నట్లు రెండు దేశాలూ కలసి సంయుక్తంగా యితర దేశాల్లో పరిశ్రమలు నెలకొల్పే విషయం కూడా సంయుక్త ప్రకటనలో వుంది యంత్రాలకు గాను అమెరికా పెట్రో డాలర్లను ఖర్చుపెట్టకుండా పోయేందుకు వీలు కల్పించే ఏర్పాటిది. పోతే, దారతదేశం ఎల్ కంట్రాక్టు క్రింద పర్వీసులు మాత్రమే చేస్తూ వుండి అమెరికాకు పెట్రో డాలర్ల ప్రవాహానికి వీలు కల్పించే పైపులూ ఉపయోగించుకున్నప్పటికీ అంటే, భారతదేశం, ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థలోకి ఉపస్థానాధ్యాన్యంగా సంలీనం చేయ్యబడుతుందన్నమాట

ఉపగ్రహ సామ్రాజ్యవాద ప్రతిపత్తి!

ఇదా వ్యాపారవర్గాలకు చెందిన పత్రికలు అసందిగ్ధంలో తెలిపోయాయంటే ఆశ్చర్యం పడాల్సిందేముంది? సంయుక్త ప్రకటన తాత్పర్యాన్ని అది దక్కుగా అర్థం చేసుకున్నాయి. ఉదాహరణకు: భారతదేశం లోకి అమెరికా పైపులు పెట్టుబడుల రాకకు వీలుకల్పించే ఉద్యమం మరింత ముఖ్యం... ఇటీవల వ్యక్తపరిచిన పారిశ్రామిక ప్రభావం పరిస్థితులు, పారిశ్రామిక విధానం లోని కొత్త పనులుకాటు పైపులు భారత, విదేశీ పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టేందుకు పెట్టుబడులు అందునా. లాభపాటి తనానికి ప్రాధాన్యమిస్తూ విస్తృతమైన కొత్త అవకాశాలు అవిష్కరించబడుతున్నాయి.... ప్రభుత్వరంగ సంస్థలు కూడా వీటిలో పాల్గొనడాన్ని బట్టి... దీని వెనక ఇంకా చాలా వుందనిపిస్తోంది..." (హిందుస్తాన్ టైమ్స్, అక్టోబరు 9)

పైన్న, సాంకేతిక శాస్త్రాల్లో సంయుక్త పరిశోధన, పైంటిస్టుల మార్పిడి, సమాచారం బదలాయింపుల ప్రవక్తి కూడా సంయుక్త ప్రకటనలో వుంది 1975 జనవరి దరమిలా యిప్పటికే 20 సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులకు అనుమతి యివ్వబడింది ఈ పరిశోధన అమెరికాకే ఎక్కువ ఉపయోగకరమన్న సంగతిని గతానుభవం తెలియ జేసింది.

ఈ రంగంలో పైంటిస్టుల, సమాచార మార్పిడికి, సంస్కృతి విద్యా రంగంలో ప్రొఫెసర్ల, స్కాలర్ల మార్పిడికీఅంగీకరించడమంటే, మన విశ్వవిద్యాలయాలపైనా పరిశోధనకేంద్రాలపైనా దాడిచెయ్యడానికి సి.ఐ.

ఇరవయ్యో శతాబ్దంలో... మగాళ్లు, ఆడాళ్లూ!

న్యూఢిల్లీ, నవంబరు 1

"శతకోటాధాంతానికి ఇప్పుడు పురుషులు చేస్తున్న ఉద్యోగాలు లేదా పనిని మహిళలలో ఎక్కువ మంది చేస్తారు. అలాగే ఇంటికి సంబంధించిన పనివిధానం మారాల్సి వుంటుంది"

అంతర్జాతీయ కార్మిక కార్యాలయం ప్రచురించిన ఒక కరపత్రంలో పై విధంగా పేర్కొనబడింది,

వ్యవసాయం, అభివృద్ధి చెందిన పారిశ్రామిక అవకాశాల పరియంలో వచ్చిన మార్పు ధోరణులు పురుషుల జీవితంలో మహిళల పాత్రనే మార్చుతున్నాయి

ప్రపంచ కార్మిక శక్తిలో మహిళల భాగస్వామ్యంపై యీ కరపత్రం గణాంకాలు సమాచారాన్నిస్తూ యీ శతాబ్దం మొదలు కాలానికి సంబంధించి దీర్ఘకాల ధోరణులను పేర్కొన్నది.

ఇప్పుడు వివిధ రకాల పనులు చేస్తున్న మహిళలు 2 00 వ సంవత్సరంలో మొత్తం కార్మిక శక్తిలో శేవరంకు ప్రాతినిధ్యం వహిస్తారని ఆ కరపత్రం అంచనా వేసింది

అభివృద్ధి తక్కువ దేశాల్లోని మహిళా కార్మికశక్తి ప్రాధాన్యత ప్రపంచ మహిళా కార్మికశక్తితో పోల్చినట్లయితే 64 శాతం మంది 70 శాతానికి పెరిగి మహిళా ఉపాధి విషయంలో ప్రపంచ ధోరణులపై మంచి ప్రభావం కలుగ చేస్తుంది

అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రస్తుతమున్న మహిళా కార్మికుల సంఖ్య 35 కోట్ల 81 లక్షలుకాగా 2000వ సంవత్సరానికి అది 58 కోట్ల 80 లక్షలు కావచ్చునని అంచనా వేయబడుతోంది

ప్రపంచ మహిళా కార్మిక శక్తి పురుషులకన్నా చాలా నిదానంగానే అభివృద్ధి చెందుతున్నప్పటికీ, ఆర్థిక, సాంఘికాభివృద్ధి పరిణామం క్రమ హెచ్చుతులు కావన్నట్లు కరపత్రం పేర్కొన్నది

పెద్ద ఎత్తున్న పారిశ్రామిక, క్షణాన కార్యాలన్నీ దృష్టాంతాలు, పనులు, సాంఘికభద్రత, పనిగంటలు, రిటైర్‌మెంటు అవకాశాల వృద్ధి, వృద్ధి మహిళలు కూడా అధిక సంఖ్యా కార్మిక శక్తిలో కలిసేందుకు ముందుకు రాగలరని భావించబడుతుంది

చిన్న తరహా పరిశ్రమలు పాగుపడి తగ్గుదల ఉద్యోగాలు, పారిశ్రామిక పనులు అధికం, సత్వరాభివృద్ధి జరగా పెరుగుదల, అధికంగా పిల్లలపోషక సౌకర్యాలు, సమానమైన ఉపాధి అవకాశాలు కుటుంబ జీవితంలో మహిళా పాత్రను మార్చగలవని యీ కరపత్రం అంచనా వేసింది.

పురుషులు కార్మిక శక్తిలో భాగస్వామ్యం వహిస్తున్నా ఇప్పుడు మహిళలే చేస్తున్న గృహోపయోగ పనులను కూడా ఎక్కువగా చేయవలసిరావచ్చు.

రు. 2 లక్షల వజ్రాలు నగదు స్వాధీనం

రాజకోట, నవంబరు 1

ఖాన్‌సగర్‌లోని ఒక ఇంటిపై కస్టమ్స్ అధికారులు నిన్న దాడిచేసి రు 2 లక్షల విలువచేసే వజ్రాలను, నగదును స్వాధీనం చేసుకున్నారు.

ఇంటిలో వజ్రాలు దాచిపెట్టడం జరిగిందనే సమాచారం మీదట అధికారులు యీ దాడి చేశారు

తర్వాత అదాయపు పన్ను అధికారులు దాడి చేశారు. అత్యంతరహస్యమైన దాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు పారిశ్రామికవేత్తల పెద్ద యెత్తున లావాదేవీలకు సంబంధించిన సమాచారం యీ దాక్యుమెంట్లలో వున్నది.

వి. కి అధికార పూర్వకంగా అనుమతించడం తప్పనేరేమీ కాదు

రాజ్యాల మధ్య మైత్రీ సంబంధాలు నెలకొల్పుకోవడమన్నది ప్రశంసనీయమైన విషయమే, కాని, సంయుక్త ప్రకటనలోని షరతులు వంటి మరితూ పైన మాత్రం కాదు.

మన ఆర్థిక వ్యవస్థలో అమెరికన్ సహాయవాదం దొరకటంకూడా, మన విద్యా సాంస్కృతిక రంగాల్లో అమెరికన్ ప్రభావం పెరగడానికి వీలు కల్పించడానికే యీ సంయుక్త ప్రకటన వీలు కలిగిస్తుంది

(న్యూఏజ్ 19-10-75)

సెటిలైట్ టెర్మినల్‌గా హజరత్ నిజాముద్దీన్ స్టేషన్

న్యూఢిల్లీ, నవంబరు 1

పునర్నిర్మాణం చేయబడిన హజరత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ ఢిల్లీ, న్యూఢిల్లీ స్టేషన్ల రాకపోకల రద్దీని తగ్గించేందుకు వీలుగా సెటిలైట్ టెర్మినల్‌గా పనిచేస్తుంది.

టెర్మినల్‌ను రైల్వేమంత్రి శ్రీ త్రిపాఠి నేడు ప్రారంభోత్సవం చేస్తూ హైదరాబాద్ జనతా ఎక్స్‌ప్రెస్ మంగళూర్ జనతా ఎక్స్‌ప్రెస్ ఉత్కల్ ఎక్స్‌ప్రెస్, అమృతసర్ మెయిల్ అమృతసర్ జనతా ఎక్స్‌ప్రెస్‌లు సెటిలైట్ టెర్మినల్ నిజాముద్దీన్ స్టేషన్‌నుండి బెర్త్‌సెట్ చేయబడ్డాయన్నారు

స్టేషన్ భవన పునర్నిర్మాణం సు. 23 లక్షల ఖర్చుతో అతిత్వరగా కేవలం రెండు నెలలోగానే పూర్తి చేయ బడిందన్నారు.

విద్యార్థిని మృతి

విజయవాడ, నవంబరు 1

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్లో వుండున్న విద్యార్థిని వల్లి నాగరత్నం అక్టోబరు 29 న రాత్రి 12 గంటలకు విరేచనాలు, వాంతులవల్ల మృతి చెందింది

మరిఇద్దరు విద్యార్థినులను ప్రభుత్వ హాస్పిటల్లో చేర్చారు

హాస్టలను మూసివేసి, విద్యార్థినులను ఇళ్ళకు పంపివేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు, రహదారులు మరియు భవనములశాఖ

చిట్ టెండరు నోటీసు

నెం. 13/75-76 తేదీ 22-10-75

నీలం వీధిన పెండిల్లు లిమిటెడ్ కాంట్రాక్టు ఎద్దతిపై నెల్లూరు రహదారులు మరియు భవనములశాఖ నెల్లూరు సర్కిలు నూవరింపెండింగ్ ఇంజనీరు వారిచే యీ క్రింది ఉపహరించబడిన పనులకు ఎదురుగా సూచించిన ప్రకారము రిజిష్టరు అయిన కంట్రాక్టర్లనుండి తేది 28-11-75 మధ్యాహ్నము 3 గంటల వరకు (ఐ యస్ టి.) నెల్లూరులో గల కార్యాలయమువద్ద తీసి కొనబడును పెండరు ఆరోజు మధ్యాహ్నము 3-30 గంటలకు సూపరింటెండింగు ఇంజనీరు వారిచేగాని వారిద్వారా అధికారము పొందిన వారిచేగాని తెరవబడును.

పెండరు షెడ్యూలు కొరకువారు తాము నిలిపి వనలకు సరియగు క్లాసులో కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజాపనులశాఖలో రిజిష్టరు అయినట్లు తాఖలా చూపవలయును.

క్రమ సంఖ్య	పనియొక్క పేరు	ప్రతిమ దరావత్తు సొమ్ము: ఎలాన తేక బ్యాంకు డ్రాఫ్టు	ప్రతిమ దరావత్తు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ ఎగ్రిమెంటు రాయు పనియునిన	పనికి సంబంధించి తీసివేయ తగిన మొత్తము	పెండరు షెడ్యూలు అమ్మకపు ధర	పనికి కేటాయించిన కాలము	పెండరు షెడ్యూలు కొనుటకు చివరి తేదీ
1.	పొదిలి - సంతపేటలోనుకి మీ 1/8 వద్ద బ్రిడ్జిని కట్టుట	రూ. 9000/-	రూ. 6000/-	ఒంగోలు	రూ. 103/-	12 నెలలు	1 మరియు 11

పెండరు షెడ్యూలు కొనువారు, పెండరు షెడ్యూలు కొరకు సూపరింటెండింగు ఇంజనీరు (రహదారులు భవనములు) సర్కిలు, నెల్లూరు వారికి 20-11-1975 వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా చేరునటు దరిఖాస్తులు పంపవలయును పంపిన్తులలో పెండరు షెడ్యూలు కరీదు నిర్ణీత కాలములో సూచించిన ఎడముగా ఆ పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు భవనములు) డివిజను వారి పేరుకి "848 సివిల్ డిపాజిట్స్-I రెవెన్యూ డిపాజిట్స్"కు చెల్లించిన చలానాలు ఎదుట పెండరులో జతపరచవలయును. అట్లు ప్రతిమ దరావత్తు సొమ్ము చెల్లించిన చలానాలు జతపరచబడని పెండరు పరిగణింపబడవు బ్యాంక

సత్తెనపల్లి తాలూకా వార్తలు

సత్తెనపల్లి, నవంబరు 1

నరా రాష్ట్రపేట సత్తెనపల్లి మధ్య నాల్గవ పాయి రోడ్డు ఇటీవల 1 26 మైలు పొడవుగల 341 కిలోమీటర్ల ఎత్తైన రైల్వే రాగితీగెను దొంగిలించిన సందర్భంగా నగర పోలీసు రామయ్య, ఉపఎస్సై శివాజీ, కనమర్లు జగన్నాథం, పేరేపల్లి సద్దుదీ మస్తాన్ యస్. రాజా లను వ్యక్తులను అరెస్టుచేసి పోయిన అస్తిని కాపాడినందుకు పరకటించారు. ముద్దాయిలను రిమాండుకు పంపారు. సదరు ఎస్. ఆయులు కనమర్లు కృష్ణ చింతయాలు సద్భావు వగైరాలు పుచ్చుకున్నారు.

బూడ గృహాలపై దాడి

సత్తెనపల్లి పోలీసు స్టేషన్ పెద్దలు శ్రీ ఎస్. యం హుస్సేన్ ఇటీవల తమ సిబ్బందితో సహా సత్తెనపల్లి పట్టణంలో వ్యభిచారం గృహాలు ఆడించే దాడులు జరిపి పేరు మోసిన వ్యాపారులను చెందిన 16 మందివ్యభిచారులను అరెస్టుచేసి వారిపై కేసులు పెట్టారు. ఈ సంకల్పరహితులు ఇంకనూ 30 మంది వ్యభిచారులను అరెస్టుచేసి జరిమానాలకు గురిచేసినారు. అదే విధంగా జూదగృహాలపై దాడులు జరిపి 7 మందినిరెండు చొప్పున వారికి శిక్షలు జరిమానాలు విధించి చేసినారు పై దాడులు సత్తెనపల్లి పోలీసు సర్కిల్ ఇన్ స్పెక్టరు శ్రీ దాదాపీరు ఆధ్వర్యాన జరుపబడింది.

పరారీలోఉన్న నేరస్తుని పట్టివేత

"కొనేటిదండాపు అను పరారీ నేరస్తుని పట్టుకొని వారి కేసులు నందంపాడు చిన 8 కరీలు, 1 మందము 1 పెట్టెలో మూడు లైటు పడక కరీలను స్వాధీనపరచుకొని ముదాయిని రిమాండుకు పంపినారు. సత్తెనపల్లి ఇన్ స్పెక్టరు ఈ కేసును దర్యాప్తు జరుపుతున్నారు.

పినిమా హాలులో పొగబాగా దట్టం ఉత్పంపించినందుకు 60 మందిని పట్టుకొని జరిమానాలు విధించి చేసినారు

సత్తెనపల్లి అచ్చంపేట రోడ్డు మరమ్మత్తు

సత్తెనపల్లి మండి అచ్చంపేటకు 29 కిలోమీటర్లు గల హైవేపై రోడ్డుపై గతవారం రోజుల నుండి బస్సులు నడచుట లేదు దాదాపు 10 సంవత్సరముల నుండి ఆ రోడ్డును రిపేరు చేయలేదు వాగులపై కల్వర్టులు సరిగా లేవు కల్వర్టులు పైగా నీళ్ళు రావడం వలన ప్రజలు నడచుటకు ఇబ్బందిగా వున్నది ఆ మార్గంగుండా దాదాపు 50 గ్రామాల ప్రజలు తాలూకా కెందరైన సత్తెనపల్లికి రావలసి వున్నది.

(వి. వి)

కింగ్‌సర్కిల్ ప్యాలెస్ రాష్ట్రం ప్రయత్నం

హైదరాబాద్, నవంబరు 1

ఆదాయపుపన్ను బకాయిదారుడు స్వాధీనం చేయబడిన మాజీ నిజాం నవాబు అధికార నివాసం కింగ్‌కోఠి ప్యాలెస్‌ను కొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎయత్నం చేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అన్నారు.

ఈ విషయమై కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం రేపు రాసింది అయినప్పటికీ గతంలో భవనం కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎయత్నించి ఎక్కువ ధర చెప్పినప్పుడికి ఆ ప్రయత్నం విరమించబడింది.

ఇలాగా కనీసం వెల్లడించబడిన రు 23 కోట్ల అదాయపు పన్ను బకాయిలకు గాను భవనాన్ని అదాయపుపన్నులశాఖ స్వాధీనం చేసుకున్నది.

హైదరాబాద్ పట్టణాభివృద్ధి సంస్థ అధ్యక్షులు శ్రీమతి నరోత్తమ ఫులారెడ్డి చేసిన విజ్ఞప్తికి సమాధానమిస్తూ ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు.

కలర్ చిత్రాల పెరుగుదల

హిందీ రంగం అధిక్యత

మద్రాసు నవంబరు 1

దేశం మొత్తంగా ఉన్న భాషలలో నిర్మించబడిన చిత్రాలలో 43 శాతం రంగుల చిత్రాలుంటే. హిందీలో నిర్మించబడిన మొత్తం చిత్రాలలో 94 శాతం రంగుల చిత్రాలే

దక్షిణభారత సినీం ఛాంబర్ వజ్రత్వ సమాచారం ప్రకారం 1971 లో హిందీలో కలర్ చిత్రాల శాతం 73. మొత్తం దేశ భాషలలో కలర్ చిత్రాల శాతం 30 మాత్రమే.

1971 లో నిర్మించబడిన మొత్తం 432 లో కలర్ చిత్రాల సంఖ్య 1 4 నుండి 1974 లో నిర్మించబడిన 432 లో 2098 పెరుగుతుంది

విడి భాషలో 1971 నుండి 1974 వరకు పెరిగిన కలర్ చిత్రాల వివరాలు (బ్రాకెట్లో మొత్తం చిత్రాల సంఖ్యలో) క్రిందివిధంగా ఉన్నాయి:

హిందీ 1971 లో 85 (114) 1974 లో 124 (134) తమిళం: 1971 లో 18 (74) 1974 లో 22 (93) తెలుగు: 1971 లో 17 (84). 1974 లో 24 (69). మళయాళం 1971 లో 0 (54), 1974లో 10 (54), కన్నడం: 5 (43), 1974 లో 9 (39), బెంగాలీలో మొత్తం చిత్రాలు 30 నుండి 35 కు పెరిగాయి. వంజాబీలో 9 4లో నిర్మించబడిన మొత్తం 4 చిత్రాలు కలర్ చిత్రాలే

సినీ క్రిం

న్యాయవ్యవస్థలో సంస్కరణలు

గాంగ్‌టక్, నవంబరు 1

ఇటు రాష్ట్రాలలో మాదిరిగ సిక్కింలో కూడా న్యాయవ్యవస్థలో సంస్కరణలు ప్రవేశ పెడుతోన్నట్లు రాష్ట్ర గవర్నర్ శ్రీ లాల్ సెడిక్కుడి తెలియ చేశారు

భుట్టో పార్టీకి ఇద్దరు ముఖ్యుల రాజీనామా

కరాచీ నవంబరు 1

పాకిస్తాన్ ప్రధాని మంత్రి భుట్టో పూర్వపు సన్నిహితులమహాదుర్గుడు ప్రతిపక్షి ముస్లింలీగ్‌లో చేరారు.

తన వారసునిగా భుట్టో ఎన్నుకున్న వంజాబీ మాజీ గవర్నర్ గులాంముస్తాఫా ఖార్, వంజాబ్ ముఖ్యమంత్రి మహ్మద్ హనీఫ్ లు నిన్న లాహోర్‌లో ఒక సంయుక్త ప్రకటన చేస్తూ తమ విధ్యుక్తాన్ని తెలియచేశారు భుట్టో జరిపిన, అంతర్జాతీయ విధానాలపై వీరు వ్యతిరేకించి రెండు వారాల క్రితమే పీపుల్స్ పార్టీ నుండి రాజీనామా చేస్తున్నట్లు తెలియాయి.

మరో ముఖ్యుడు జాతీయ అసెంబ్లీసభ్యులు 12 మంది పంజాబ్ రాష్ట్రానికి చెందిన సభ్యులు కూడా రాజీనామా చేసి ప్రతిపక్షంలో చేరారని వీరు తమ ప్రకటనలో తెలియచేశారు.

శ్రీ రఘురామయ్య

(1వ పేజీ తరువాయి)

సంస్థలకు యిది చాల అవసరమని ఆయన అన్నారు

పాత్ర మేధావి ప్రజాస్వామ్యం మౌలిక లక్షణాలను దెబ్బతీయకుండానే ప్రతి దేశం తన అవసరాలకు సరిపోయే వ్యవస్థను ఏర్పాటుచేసుకోవలసిన శ్రీ రఘురామయ్య అన్నారు.

పార్టీ మెంబరీ ప్రజాస్వామ్యంలో మౌలిక లక్షణం ప్రభుత్వం ప్రజలకొరకు, ప్రజలచే ఎన్నుకోబడేగా వుండాలి. పశ్చాత్పదీగా వున్న రకరకాలు ఒక తరహా విధానాలకు అడ్డుపుల్లలు వేయరాదు అని శ్రీ రఘు రామయ్య అన్నారు.

మెజారిటీ అభిప్రాయాన్ని మైనారిటీ గౌరవించాలని వారిపక్షి మెజారిటి వారనగా కొట్టివేయరాదని చెప్పారు. ఆ మెజారిటీ మొత్తం ప్రజల మెజారిటికి ప్రాతినిధ్యం వహిస్తుందని తెలియాలి ఎన్నికైన ప్రతినిధులు రాజ్యాంగేతర పద్ధతులను చేపట్టినట్లయితే పార్లమెంటరీ వ్యవస్థకేగాక పార్లమెంట్ ప్రజాస్వామ్యం తెప్పిపోతుందని అయిన స్పష్టం చేశారు.

పార్టీ మెంటలు వని విధానంపై గత రెండు దశాబ్దాల అనుభవాన్ని ప్రస్తావిస్తూ భారత దేశం వంటి వర్ధమాన దేశాలలో పార్టీ మెంటలు సంవత్సరాలకి తొమ్మిది నెలలు వస్తూనే వుంటాయని ఎలతంగా ప్రభుత్వ పక్షానికి ఎదిరించిన కార్యకలాపాలలో పడ్డానే అవకాశం దాని కొద్దినే మిగిలి పోతున్నదని తెలిపారు. దీని పర్యవసానంగా రోజువారీ వ్యవహారాలను నిర్వహించటంలో ఎదురే నిరంతర యంత్రాంగం ఏర్పాటైం దన్నారు. తెకస్లేటివ్ పనికి అయ్యే కాలాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు చేయాలని శ్రీ రఘురామయ్య సూచించారు.

పంచాయతీరాజ్

(1 వ పేజీ తరువాయి)

ఉపాధ్యాయులను బదిలీచేసినట్లుగానకు ఉలవ నన్నారు. ఈ పరిస్థితి అలాగేకొనసాగేందుకు వీలులేదని, అందువల్లనే యీ 19 రోజుల కార్యక్రమాలు తప్పనిసరిగా ప్రతిగ్రామంలో ప్రజా సమస్యలను తీసుకొని పంచాయతీరాజ్ సంస్థలను సమస్కరించాలని కార్యక్రమం తీసుకున్నట్లుముఖ్యమంత్రిచెప్పారు

అవసరమైతే, అవసరమైన నిబంధనలు పంచాయతీలనుండి తగ్గించి అదాయాన్ని పంచులను ప్రజానంక్షేమానికి వినియోగించాలని ముఖ్యమంత్రి కోరారు

నిబంధనలు తొలగించడమంటే వారిని రిచ్చిందే చెయ్యడంకాదని, పేరే అంటలో వారికి ఉద్యోగ భద్రత కలిగించవలసిన చెప్పారు.

పంచాయతీరాజ్ మంత్రి శ్రీ దుర్గలాల లక్ష్మణదాసు సభకు అధ్యక్షతవహిస్తూ పంచాయతీరాజ్ సంస్థలు ఏర్పడినప్పటినుండి 31 వేల ప్రాథమిక పాఠశాలలను 2700 హైస్కూళ్ళమస్థాపించి అనేకరోడ్లు వేయించి ఎన్నో పాఠశాలలను కలగ చేస్తున్నాయనీ, 16 వేల గ్రామాల్లో ఈ పంచాయతీరాజ్ ఉత్సవాలు జరుగుతున్నాయనీ చెప్పారు.

ఇది పరీక్ష సమయం పంచాయతీరాజ్ సంస్థలు 20 సూత్రాల పథకాన్ని అమలు పరచడంద్వారా తన సామర్థ్యాన్ని రుజువు చేసుకోవలసివుంది దీని విజయమే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టగల వని రుజువు చేసుకోవాలన్నారు.

ప్రసారి ప్రకటించిన అర్థిక, కార్యక్రమం అమలు జరపడంలో మొత్తం పంచాయతీరాజ్ వ్యవస్థ పనుకనడి వు దొందని చెప్పారు.

పంచాయతీరాజ్ పత్రిక అధ్యక్షులు శ్రీ యతిరాజారావు తన స్వాగతోపన్యాసంలో రజతోత్సవ కార్యక్రమాలలో మన పంచాయతి కార్యాలయాలను ఎంతో బాగా అలంకరించాం. ఎన్నో రంగులు లైటు పెట్టాం అన్నది ప్రధాన సమస్యకాదు. బలహీన వర్గాలవారికి ఏమి మేలు చేయాగ్నా మన్నది మనం ప్రధానంగా చూడవలసివుంది అన్నారు. ఇప్పటికీ అనేక సమస్యలు తేలాయించుకోనం, భూసేకరణలో, భూస్వాములను పంచ్రదించి వారిభూములిచ్చేయ్యడంలో అధికారులకు తోడ్పడడంలోను, పెద్ద భూస్వాముల అక్రమణలోవున్న ప్రభుత్వ భూములను వేదలిపుచ్చ చేయించడంలోను, వాటికి పట్టాలు పంపిణీ చెయ్యడంలోను, తమ యాజమాన్యంలోవున్న భూములను గురించి తప్పుడు దిక రేషన్లు యిచ్చిన భూస్వాముల రహస్యాలను అధికారులకు తెలియచేయడంలోను, ప్రభుత్వ లావుపి భూములను, సీలింగ్ మునగని చెయకకాలను పేదలకు యిప్పించడంలోనూ, గ్రామీణ ప్రాంతాల బలహీనవర్గాలవారికి అత్యవసర సరుకులు సక్రమంగా అందించడంలోనూ పంచాయతీరాజ్ కార్యకర్తలు ప్రభుత్వాదేశాలను సంపూర్ణంగా పాటించి తమ తమ గ్రామ పంచాయతీలను, దాతులను, జిల్లాలకు ప్రశస్త పంచాయతీలుగా మారే పారి మనవి చేస్తున్నాను అని చెప్పారు.

హైదరాబాదులో పంచాయతీ భవనం

హైదరాబాదులో రు 20 లక్షల ఖర్చుతో పంచాయతీ భవనాన్ని నిర్మించాలని రాష్ట్ర పంచాయతీ పరిషత్ చేసిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి అంగీకరించారు.

ఆ మొత్తాన్ని ఒక్కొక్క గ్రామ పంచాయతీ రు 50/-లు చొప్పున 15000 గ్రామ పంచాయతీలు రు. 750 వేలు, ఒక్కొక్క నోటిఫైడ్ గ్రామపంచాయతీకు 250లచొప్పున 400 నోటిఫైడ్ గ్రామపంచాయతీలు రు 1 000 చొప్పున 124 పంచాయతీ సమితులు రు 3,24 వేలు, ఒక్కొక్క జిల్లా పరిషత్తు రు 1 000 చొప్పున రు. 3 14 వేలు పేకరించాలని రు. 4 లక్షలు ప్రభుత్వం గ్రాంటు యివ్వాలనీ, మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్యపరిషత్తు భరించాలని చైర్మన్ శ్రీ యతిరాజారావు చేసిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి అంగీకరించారు.

ఒంగోలులో

ఒంగోలు, నవంబరు 1

ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవం, పంచాయతీరాజ్ రజతోత్సవం వేడుకల సమితి కార్యాలయంలో జరిగింది.

సమితి అధ్యక్షులు శ్రీ కె. రామలింగారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో జరిగినకవిసమ్మేళనంలో శ్రీయుతులు కె. దేవిదీ, ఈమని దయానందం వి. ఎస్ శర్మ, వి. రామమూర్తి, రామారావునాథశాస్త్రి, ఏ. శ్రీరామమూర్తి పాల్గొన్నారు శ్రీమతి సమితి పౌరాణిక పద్యమ్మ కవులకు శాలువలను బహూకరించారు

బలహీన వర్గాలకై చేబట్టిన కార్యక్రమాలను బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ ఎం. రామచంద్రరావు వివరించారు.

పటేదార్ హుస్సేన్ బృంద సంగీతం పాడారు.

ఇంటి కప్పుకూలి ఇరువురి మృతి

హైదరాబాదు, అక్టోబరు 31

ఈనెల 28 వ తేదీన్నాతి 11 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లాలోని బోయ బాలయ్య అనే అతని యింటి పైకప్పు కూలి పడిపోయింది. ఆ సమయంలో ఇంటిలో కి గురు వ్యక్తిపోయున్నారు.

ఈ సంఘటన జరిగిన వెంటనే గ్రామస్థులు వెళ్ళి యింటిలో వలపున్నవారిని బయటకు తీసుకొని వచ్చారు. 4 గురు వ్యక్తులకు గాయాలు తగిలాయని బోయ హుస్సేనయ్య అనువి కి మహాపాం బాలుడు చనిపోయారని పోలీసు ప్రదాన కార్యాలయం విడుదలచేసిన పత్రికా ప్రకటనలో తెలియచేయబడింది.

రేచర్ల గ్రామంలో యువజనులచే శ్రమదానం

చింతలపూడి, నవంబరు 1

పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడి తాలూకా రేచర్ల గ్రామంలో ఈ వర్షాలలో యువజన సమాజ్య ఆధ్వర్యాన 60 మంది యువకులు నడుచుచున్న వీధులగుండా వున్న రోడ్డును మట్టితోని బాగు చేశారు. రోడ్డు కిరువైపుల పూడిపోయిన పైపు కాల్వలను తవ్వారు.

ఈ కార్యక్రమానికి శ్రీయుతులు తమ్మిరెడ్డి సత్యనారాయణ, గురవయ్య, యం. పాపారావు జంబెల సీతయ్య, గంధం బంజమెన్, నాగకృష్ణ దొడ్డి దాంకృష్ణమూర్తి, అచేపల్లి అప్రోహం లింకన్, గంగా శ్రీరామమూర్తి, యం చిన్న రామారావు, బండి శ్రీరాములు నాయకత్వం వహించారు

ఈ కార్యక్రమానికి చింతలపూడి యువజన సమాజ్య కార్యదర్శి శ్రీ షేక్ ఖాజాషా కార్యవర్గ సభ్యులు శ్రీ వి. జానకి హోజరై తోడ్పాటును ప్రకటించారు.

బందరులో ఐక్యరాజ్యసమితి దినోత్సవం

బందరు, నవంబరు 1

జిల్లా సమాచార శాఖ, స్థానిక అయిన్ స్టిక్టి సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఐక్యరాజ్య సమితి దినోత్సవ సభకు అయిన్ స్టిక్టి అధ్యక్షులు శ్రీ ఎ. రంగారావు అధ్యక్షత వహించారు.

సభలో ఐక్యరాజ్య సమితి ఆశయాలు, కార్యక్రమాలు, తదితర అంశాలపై జిల్లా సమాచార శాఖ అధికారి శ్రీ పి. రామకృష్ణారావు, అయిన్ స్టిక్టి కార్యదర్శి శ్రీ వి. జాన్. శ్రీ కె. యం. నాయిక్ ప్రభృతులు ప్రసంగించారు

కుమారి బెర్తిబోరమ ప్రధాన అతిథిగా హాజరయ్యారు

శ్రీ కె. రామచంద్రరావు స్వాగతం చెప్పగా, శ్రీ వి. వి. నరసింహారావు వందన సమర్పణ చేశారు.

నల్లగొండజిల్లానుండి 250 మంది ప్రతినిధులు

గీత పారిశ్రామికుల మహాసభలు

హైదరాబాదు, నవంబరు 1

సూర్యాపేట పట్టణంలో నవంబరు 22, 23 తేదీల్లో జరగనున్న రాష్ట్ర గీత పారిశ్రామికుల మహాసభకు 250 మంది ప్రతినిధులను పంపాలని ఇటీవల జరిగిన నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం నిర్ణయించింది.

జిల్లా పాపిస్టు వ్యతిరేక సదస్సును నవంబరు నెలలో కాంగ్రెసు ఇతర ప్రజాతంత్ర శక్తులతో కలసి సమైక్యంగా జరపాలని కూడా కార్యవర్గం నిర్ణయించింది.

హాస్పిటల్ మందులు ప్రవేటు వ్యాపారివద్ద పట్టివేత

హైదరాబాద్ నవంబరు 1

హైదరాబాద్‌లోని చార్మినార్ ప్రాంతంలో ఒక ప్రముఖ మందుల లోకు వ్యాపారి నుండి "కేంద్ర ప్రభుత్వ సరఫరా" "అమ్మకానికి కాదు" అని గుర్తులున్న అనేకరకాల మందులను అక్టోబర్ 29వ తేదీన డ్రగ్స్ కంట్రోలులోని అధికారులు స్వాధీనం చేసుకొని, ఆ వ్యాపారిని కస్టడీలోకి తీసుకొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖకు చెందిన అసిస్టెంట్ డ్రగ్స్ కంట్రోలర్ శ్రీ జయకర్, జాస్సన్ ఇన్ స్పెక్టరు శ్రీ గోవిందరాజులు, శ్రీ సదాశివరావు అదుకాణంపై అకస్మిక దాడి జరిపారు.

ఈ వ్యాపారి "పెటిషియన్ కాంపిల్సు"ను కూడా సల్ల చేసినట్లు తెలిసింది.

వన్నుల ఎగవేతకు వీలుగా మందుల కొనుగోలుకు సంబంధించిన ఇన్‌వాయిసులు లేకుండా దాదాపు 4 వేలు విలువ చేసే మందులను కొని విల్వచేసినట్లు తెలిసింది.

బారీ వర్షాల వల్ల పశువులకు రోగాలు

హైదరాబాద్ అక్టోబరు 31

ఈ నెలలో పడిన భారీవర్షాల వల్ల పశువులకు ప్రాణాంతకమైన జబ్బులు వస్తున్నాయి.

వర్షాలవల్ల "సురా" వ్యాధి రాష్ట్రంలోని నాలుగు జిల్లాలలో అంటువ్యాధిగా వ్యాపించిందని రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ శ్రీ జి వి కదుత్నం ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ వ్యాధి పట్ల జాగరూకతగా ఉపశమనం తనిపోతున్నదని తెలియజేశారు.

తమ పరిసరాలను శుభ్రంగా వుంచుకొని యీ రోగానికి కారణమైన ఈగలు అదిరం రాకుండా చూడాలని రైతులను ఆయన కోరారు ఈ వ్యాధి సోకిన పశువులకు "అంట్రిసైడిన్" ఎక్కువగా వాడాలని, దోగ నిరోధానికి కూడా ఈ మందును వాడాలని ఆయన కోరారు.

మంగినపూడివద్ద సోడా యాష్ ఫ్యాక్టరీకై డిమాండ్

బందరు, అక్టోబరు 28

బందరు తాలూకా కమ్యూనిస్టు సమితి, స్థానికాయ కార్మిక సంఘ సంయుక్త సమావేశం ఇటీవల బందరులో శ్రీ రాయపాటి నిర్వహణలో అధ్యక్షత న జరిగింది

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ మోదుమూడి శ్రీహరిరావు సమావేశంలో ప్రసంగిస్తూ 20 అంశాల అర్థిక కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులకు పెట్టుబడికి చైతన్యాన్ని కార్యరూపంలోకి తేవాలని, కౌలు సమయంలో సంఘ కమిటీ హామీల ద్వారా బందాలు వసూలు చేయాలని కోరారు

తాలూకాలోని గ్రామాల్లో భూస్వామ్య, ఇంజారు, పోరంబోకులు సమస్యలు తీసుకొని కార్యకర్తలు కదిలి పనిచేయాలని అన్నారు

వ్యవసాయ కార్మికుల నుండి ప్రజాస్వామికవాదుల నుండి సంఘ విభేదాలు 6 వేలు వీరాలు పేకరించాలని, కనీసం 50 గ్రామాల్లో కూలన్న అమ్మకం జరపాలని సమావేశంలో తీర్మానించారు.

మంగినపూడివద్ద సోడాయాష్ ఫ్యాక్టరీ నిర్మాణానికి సహాయం చేయాలని కోస్తా ప్రాంతంలో పేలాది యకరాలకు వీటి వస్తుంది. పరిసర పౌరకార్యాలు బాగుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం తీర్మానించింది.

శ్రీహరిరావు ప్రకటన

బందరు సమీపంలోని మంగినపూడి, అగ్రహారంకర, కొని తదితర సముద్రతీర ప్రాంతాల్లోవున్న పేలాది ఎకరాల బంజరు భూములోఉప్పు వివిధీకరణ పండుతున్నవని ఈ ఉప్పును ఉపయోగించుకొని ఇక్కడ సోడాయాష్ ఫ్యాక్టరీని నిర్మించాలని కృష్ణా జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయకార్యదర్శి శ్రీ మోదుమూడి శ్రీహరిరావు ఒక ప్రకటనలో కోరారు.

సోడాయాష్ రంగులకు, సబ్బులకు, ఎరువులకు ఉపయోగపడుతుంది. ఈ ఫ్యాక్టరీకి రోజుకు వేయి టన్నుల ఉప్పు, 500 టన్నుల సున్నపురాయి కావాల్సివుంది. ఉప్పు విస్తారంగా అమ్మకమవుతుంది. సున్నపురాయి సమీపంలో వున్న జగ్గయ్యపేట మాచెర్ల నుండి తెప్పించుకోవచ్చు అవకాశంవుంది.

ఫ్యాక్టరీ నిర్మాణం జరిగితే 50 వేల మందికి ఉపాధిలభించడమేగాక, ఎగుమతి, దిగుమతుల వ్యాపారంకూడా అభివృద్ధి చెందుతుంది

కమక ప్రభుత్వం సోడాయాష్ ఫ్యాక్టరీకి అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మత్స్య పరిశ్రమ అభివృద్ధికి రు. 18 లక్షలు

కాకినాడ అక్టోబర్ 28

యాంత్రికబోట్లు అద్దెకుతీసుకొన్న వాడు తమయజమాని వాయిదాలను సక్రమంగాచెల్లించాలని మత్స్యశాఖామంత్రి శ్రీ డి. మునిస్వామి ఇటీవల ఇక్కడ బోట్ యార్డులో జరిగిన సభలో కోరారు.

1973-74 సంవత్సరంలో మత్స్య పరిశ్రమాభివృద్ధికి రు. 66 లక్షలు కేటాయించబడింది. గత సంవత్సరం కంటె 18 లక్షలు అదనమని అన్నారు.

మత్స్య పరిశ్రమ శిక్షణ కేంద్రాల్లో శిక్షణ పొందిన విద్యార్థులకు బోట్లను కేటాయించాల్సిందిగా మత్స్యశాఖ డైరక్టరుకు ఆదేశాలు ఇవ్వబడినట్లు ఆయన తెల్పారు.

రుణాలు పొందడానికి జాతీయం చేయబడిన బ్యాంకులను వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

20 అంశాల అర్థిక కార్యక్రమాన్ని వ్రస్తావిస్తూ పేదరికాన్ని నిర్మూలించుటకు ప్రజలంతా కష్టపడి పని చేయాలని కోరారు.

అంతకు ముందు మంత్రి బోట్ యార్డును సందర్శించారు.

మంత్రికి రోజావారి హాలీలు తమ వేతనాలు పెంచాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు

బోటు కార్మికుల యూనియన్ అధ్యక్షులు శ్రీ పి. రామచంద్రరావు సభకు అధ్యక్షత వహించారు.

కార్మికుల సంఘం తరపున శ్రీ శేషాద్రి కార్మికుల సమస్యలను వివరించారు.

పోలీసు స్టేషన్‌లో మహిళ మృతి : తిరువూరులో దర్యాప్తు

విస్సన్నపేట, అక్టోబరు 31

గతనెల 27 వ తేదీన తిరువూరు పోలీస్ స్టేషన్‌లో గిరిజన యువతి శ్రీమతి నల్లి లోతుకు రాజమ్మ (25 సం॥) అనుమానాస్పదమైన పరిస్థితిలో మృతి చెందినమదుపై ఈనెల 20వ తేదీన మూడోరోజు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ విశారంగ విచారణ జరిపారు.

విచారించిన మేరకు శ్రీమతి రాజమ్మ తండ్రి తండ్రయ్య, చెల్లెలు, తమ్ముడు, అన్న వున్నారు.

వీరుగాక తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ సుంకర వీరభద్రరావు మాజీ శాసనసభ్యులు శ్రీ పేట రామారావు, శ్రీ పి. వి. రామయ్య, శ్రీ పి. వెంకయ్య, శ్రీ పి. వెంకటేశ్వర్లుతో 10 మందితో సహా సాక్ష్యమిచ్చారు.

విశారంగ విచారణ సందర్భంగా తాలూకాపోలీసు అధికారుల పర్యవేక్షణలో 200 మందికిపైగా ప్రజలు గుమిగూడారు

శవ పంచనామా జరిపిన ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు, పోస్టుమార్టం డాక్టరు, కాపాండర్ కూడా విచారణకు హాజరయ్యారు.

విజయవాడ విలేకరి శ్రీ ఎ. జగన్నాథ దాస్యాలుకూడా సాక్ష్యం ఇచ్చారు.

తిరువూరు తాలూకా మహిళా సమాజ కన్వీనర్ శ్రీమతి ఎ. రామకొలమ్మ నాయకత్వాన మహిళలు, పోలీసుల దౌర్జన్యాలు నశించాలని డిమాండు చేస్తూ మెమొరాండం అందచేశారు.

విచారణ తిరిగి ఈనెల 28వ తేదీకి వాయిదా పడింది.

అధిక వర్షాలవల్ల మాసూళ్ళకు అంతరాయం

పుట్టగొడవరిజిల్లా దెల్లా ప్రాంతంలో వరుసగా ఎండ మాసూళ్ళ ప్రారంభమైన తరుణంలో ఇటీవల కురిసిన భారీవర్షాలు ఎండిన చేలు నేల మునిగిపోయి, మాసూళ్ళకు అంతరాయం ఎర్పడింది

కొసన వరిగింజలు, గడ్డి అంక మరొక వైపున నీళ్ళలోపల పోయాయి

హెచ్చు పన్నీర్లంలో నాగు చేయబడిన మసూరి రకం వరి గింజలు మొలకెత్తుతున్నాయి గడ్డి పూర్తిగా కుళ్ళిపోయింది ఈ పరిస్థితి పూర్తి రైతులు తీవ్రంగా ఆందోళనపడుతున్నారు

ఇంకనూ ప్రభుత్వం రాష్ట్రం కొన గోలు కేంద్రాలు తెరచి కొనుగోలు కార్యక్రమం చేపట్టడం జరగలేదు.

దేవాదాయ, ధర్మాదాయ కౌలు రైతుల సమావేశం

అమలాపురం ఘుమ్మిడివరం తాలూకాల దేవాదాయ ధర్మాదాయ కౌలురైతుల సమావేశం ఇటీవల శ్రీ కొప్పాకి కొండ్రాజు అధ్యక్షతన జరిగింది.

జిల్లా రైతుసంఘం అధ్యక్షులు శ్రీ అల్లూరి వెంకట్రామిరాజు, కార్యదర్శి శ్రీ రెడ్డి కొండలరావు కౌలుదార్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రసంగించారు.

సామర్లకోటలో మహిళా దినోత్సవం

పెద్దాపురం, అక్టోబరు 30

సామర్లకోట పంచాయతీ సమితి కార్యాలయంలో యిటీవల అంతర్జాతీయ మహిళా దినోత్సవానికిపై. పాల్గొనేదేవి (యం. యల్. సి) అధ్యక్షత వహించారు.

ఇక్కడ శ్రీమతి పి. చిరంజీవి కుమారి (యం. ఏ. పి. హెడ్. డి) సభకు ప్రారంభోత్సవం చేశారు. బి. జి పి. వర్మ నియా, శ్రీమతి గుడుదేవి శ్రీమతి ఇందిరా కుమారి, శ్రీమతి పి. లక్ష్మి అహల్యాబాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవంయొక్క ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు.

వినోద, సంస్కృతి కార్యక్రమాలలో గెలుపొందినవారికి జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ యస్. బి. పి. శ్రీ. సత్యనారాయణరావు బహుమతి ప్రదానం చేసినారు.

సమితి అధ్యక్షులు శ్రీ సోమాజీరావందన సమర్పణ చేశారు.

మిమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి

ముమ్మిడివరం, అక్టోబరు 28

ముమ్మిడివరంలో ఇంతపరిజనున్న రూరల్ డిస్పెన్సరీని పరమళ్ళ గ్రామానికి మరిలించి. పెద్దకు ప్రభుత్వ హాస్పిటల్ పెట్టడం జరిగింది

ఇంతవరకు డాక్టర్లను నియమించడం జరగలేదు. సిబ్బందికూడాలేదు కేవలం ఒక వారుదాయ్ మాత్రం అప్పుడప్పుడు వచ్చి తలుపులు తీయడం, ఎవరైనా మందులు అడిగితే 'మందులు లేవు, డాక్టర్లులేరు' అని జవాబు చెప్పడం జరుగుతూ వుంది.

ప్రభుత్వం వెంటనే డాక్టర్లను, ఇతర సిబ్బందిని నియమించి, మందులు సరఫరా చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

తాలూకా మార్కెటింగ్ సొసైటీ ఎన్నికలు

ముమ్మిడివరం తాలూకా మార్కెటింగ్ సొసైటీ ఇటీవలనే రిజిస్టర్ అయ్యింది.

ఇటీవల శ్రీ దంటూరి వెంకట సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీ అకాశం సన్యాసి (పట్టిదాలు) అధ్యక్షులుగా, శ్రీ గుత్తుల సింహాద్రిరావు ఉపాధ్యక్షులుగా. శ్రీయుతులు పి. వి. వి. సత్యన్నారాయణరాజు, రామాయం సత్యనారాయణం, పి. వి. సూర్యనారాయణరాజు దంతులూరి వెంకట్రామరాజు, కొండమూరి ప్రభాకరరావు, యార్లగడ్డ నారాయణమూర్తి, ఒలేటి దేవయ్య సభ్యులుగా ఎన్నికైనారు.

సూపర్ బజారు పాలకవర్గం ఎన్నికలు

కొత్తపేట సూపర్ బజార్ పాలకవర్గం ఎన్నికలు ఇటీవల శ్రీ అంబా వెంకట్రావు అధ్యక్షతన జరిగి. ది.

అధ్యక్షులుగా శ్రీ అకాశం సన్యాసి, ఉపాధ్యక్షులుగా శ్రీ నిమ్మగడ్డ నీలకాంతరాజు రైతర్లుగా శ్రీయుతులు కొప్పాకి చిరంజీవిరాజు దుర్వర్లపాటి కృష్ణంరాజు, మోకా శంకరరావు వనపర్తి సత్యనారాయణ, జానంపేట వీరవెంకట సత్యన్నారాయణ అకాశం శ్రీరాములు, అబిల్లపెట్టి వీరవెంకట సత్యన్నారాయణ, శ్రీమతి పిట్టల సీతారామ లక్ష్మి, శ్రీమతి అన్నవరపు నరసమాంబ ఎన్నికైనారు.

అదృష్టదీపక్‌కు సన్మానం

సోమేశ్వరం అక్టోబరు 15

రామచంద్రపురం తాలూకా ప్రజాసాహిత్

విదేశాల్లో గూఢచారి కార్యకలాపాలు అధ్యక్షునికి ముందే తెలుసు

అమెరికా విదేశాంగమంత్రి హెన్రీకిసింగర్ ఒప్పుకోలు

వాషింగ్టన్, నవంబరు 1

అమెరికా గూఢచారి సంస్థ రహస్య కార్యకలాపాలన్నీ అధ్యక్షునికి తెలుసునని విదేశాంగ మంత్రి హెన్రీ కిసింగర్ విన్న వార్త మీటింగులో తెలియచేశారు

విదేశాలలో గూఢచారి సంస్థమొక్క విధానాస్పద రహస్య కార్యకలాపాలలో అధ్యక్షునికి కూడా జోక్యంవున్నదని అధికారయుతంగా అంగీకరించటం యిదే ప్రథమం.

పై ప్రసిద్ధ సంక్షోభం సంబంధంగా అమెరికా విమానంపై ఎడిరంగళాభ పెమెరాంతం సమాచారాన్ని అందించటానికి విరాకరించిన పుదుపై ప్రతినిధుల సభ కమిటీముందు డాక్టర్ కిసింగర్ సాక్ష్యం చెప్పుతున్నారు.

ఈ విచారణ ప్రారంభమయిన కొద్ది నిమిషాలకే విదేశాంగమంత్రి విస్తృత అధికారాలపైన, రహస్య కార్యకలాపాలపై ఆయన వాత్రపైనా దాడిగా మారింది.

రహస్య కార్యకలాపాలకు అనుమతిచ్చే 40 మంది ఉన్నత స్థాయి సంహా కమిటీ అధ్యక్షులుగా రహస్య కార్యకలాపాలకు అధ్యక్షులు ననుమతించారా అని డాక్టర్ కిసింగరిను కమిటీ ప్రశ్నించింది.

అటువంటి రహస్య కార్యకలాపాల విషయాన్ని బహిరంగంగా చర్చించడానికి కిసింగర్ విరాకరించాడు. అయితే ఒక విషయం చెప్పగలనని ఆయన అన్నారు

"అధ్యక్షుని సహకారంలేకుండా ఎక్కడా ఏదీ నేను చెప్పగలను. ప్రతి రహస్య చర్య అధ్యక్షుడు వ్యక్తిగతంగా ఆమోదించినదే" అని అన్నారు

జాతీయ భద్రతా సలహాదారుగా 1969లో తాను ఎదనిలకి వచ్చినప్పటినుండి యిదే ఆచారం అనుసరించబడుతూ వస్తున్నదని ఆయనన్నారు.

గతంలో కూడా యిదే పద్ధతి అనుసరించబడిందని నేను విశ్వసిస్తున్నాను. తుది నిర్ణయం మాకు అన్ని నిర్ణయాలను ఆయనకు నివేదించడం జరుగుతుంది" అని కిసింగర్ తెలిపారు.

మరో 21 మంది విదేశీద్రవ్య మారకందార్ల అరెస్టు

న్యూఢిల్లీ నవంబరు 1

విదేశ మారకద్రవ్య చలామణీ నియంత్రణ కార్యక్రమాల నిరోధక చట్టం క్రింద మరో 21 మంది విదేశీ మారక రాకెటీర్లను నిర్బంధంలోకి తీసుకున్నారు.

దీంతో మొత్తంగా కనుగొనబడిన యిలాంటి కేసులు 192 కు పెరిగాయి, ప్రభుత్వం యిప్పటికి 246 డిటెన్షన్ ఉత్తర్వులు జారీచేసింది.

ఇద్దరు స్మగ్లర్లు లొంగుబాటు

కన్నూర్, నవంబరు 1

కాసర్‌గోడ్‌కు చెంది మారిలో వున్న ఇద్దరు స్మగ్లర్లు ఎ. ఎ. అహాయిదారీ, ఎ. కె. మహమ్మద్ గత బుధవారం కన్నూరు పోలీస్ సూపరింటెండెంటు వద్ద లొంగి పోయారు.

వీరి దగ్గరలో రు. 14 లక్షల విలువ చేసే విదేశీ రిస్టు వాచీలను కస్టమ్స్ అధికారులు ఎ. కె. మహ్మద్ నుండి స్వాధీనం చేసుకొన్నారు

అమెరికా రాయబారికి ఘనంగా వీడ్కోలు

వాషింగ్టన్, నవంబర్ 1

ఇటీవల అమెరికాలో అధికారయుతంగా నిర్వహించిన తూతిపు అధ్యక్షులు అన్వర్ సాదాత్‌ను విమర్శించిన ఇజ్రాయిలోని అమెరికా రాయబారి మాల్కం బూన్‌ను విదేశాంగ శాఖ సంతరించింది.

అమెరికా అధికార వివాదానికి భిన్నంగా సమర్థిస్తున్నట్లు బూన్‌కు తెలియజేయటం జరిగిందని విదేశాంగ శాఖ ప్రతినిధి అన్నారు.

ఢిల్లీ, బొంబాయితో యస్. టి. డి.

తిరువనంతపురం, నవంబరు 1

బొంబాయి, న్యూఢిల్లీలతో తిరువనంతపురంను కలిపే యస్. టి. డి, వచ్చే 1978-80 నాటికి ప్రారంభించి బయలుదేరుతుంది.

పంచాయతీరాజ్ రజతోత్సవాలు

బందరు, నవంబరు 1

కృష్ణాజిల్లాలో పంచాయతీరాజ్ రజతోత్సవాలను పెద్దఎత్తున నిర్వహించాలని నిన్న ఇక్కడ జరిగిన సమావేశం నిర్ణయించింది

ఉత్సవాల సందర్భంగా రు 15 లక్షల 98 వేల ఖర్చుతో ఎనిమిది కార్యక్రమాలను చేపట్టనున్నట్లు నిర్ణయించారు. ఈ కార్యక్రమాలలో రోడ్ల నిర్మాణం, రేడియో రూములు, గ్రంథాలయాలు బావులు, చెరువులు, మంచినీటి పథకాలు, డ్రైనేజీ, పశువుల ఆసుపత్రులు మహిళామండలులకు భవనాల నిర్మాణం తదితరాలు వున్నాయి

నవంబరు 14 న బాలల దినోత్సవం జరుపుతారు. ఈ సందర్భంగా బాలలకు ఆటలపోటీలు ఏర్పాటు చేస్తారు సంబంధిత శాఖ, పంచాయతీ సమితుల అధ్యక్షులుగా ఎక్కువ కాలం ఎన్నికయిన వారిని విజయవాడలో నవంబరు 19న సన్మానిస్తారు రాష్ట్రస్థాయి బహుమతులను పొందిన పంచాయితీలను గౌరవిస్తారు

సమావేశానికి కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ పి.సి. సంతానం అధ్యక్షత వహించారు జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ పి. కోటేశ్వరరావు కొంతమంది శాసనసభ్యులు సభకు హాజరయ్యారు

కడపజిల్లాలో 1500 ఇళ్ళ స్థలాలకు పట్టాలు

